ong-5_ong-5.qxd 11/16/2026 11:41 PM Page 1

గిరిబాబు కుటుంబ సభ్యులకు మంత్రి పరామర్శ

కొరిసపాడు, నవంబరు 16, ప్రభాతవార్త :



రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం రావినూతల గ్రామానికి వచ్చి దివంగత గిరిబాబు కుటుంబ సభ్యులను కలిసి తన సంతాపం వెలిబుచ్చారు. గిరిబాబు తనయుడైన యుగ్రా రఘుబాబుని కలిసి గిరిబాబు తో తనకున్న సన్నిహిత అను బంధాన్ని గుర్తు చేసుకున్నారు. తనదైన ప్రత్యేక బాణీలో ఏ పాత్ర ధరించి నా ఆ పాత్రలో ఒదిగిపోతూ విలక్షణనటుడిగా గుర్తింపు పొందారన్నారు. ఆయన మరణంతో తెలుగు సినీ పరిశ్రమ ఒక గొప్ప కళాకారుడుని కోల్పోయిందన్నారు. ఒక సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించి ఎన్నో విభిన్న పాత్రలు పోషించి తన నటనతో తెలుగు రాష్ట్రాల ప్రజలను అలరించి అభిమానుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నానన్నారు. ఆయన మరణం తనకు వ్యక్తిగతంగా తీరనిలోటు అని పేర్కొంటూ సంతాపం తెలియజేశారు. ఈ పరామర్శలు ఆయన వెంట కొరిసపాడు మండల టిడిపి అధ్యక్షుడు చింబోతుల సత్యనారాయణ, కారుసాల బాబు, క్లస్టర్ ఇంచార్జి చెన్నుపాటి హరిబాబు, మేదరమెట్ల శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీలు రామినేని రమణ, గురుబాబు తదితరులు వున్నారు.

కోడి తగ్గింది.. గుడ్డు పెరిగింది..!

ఒంగోలు, ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా కోడి మాంసానికి డిమాండ్ తగ్గితే గుడ్డుకు గిరాకి పెరిగింది. కొద్ది రోజులుగా గుడ్ల ధర పెరుగుతుండగా చికెన్ ధర తగ్గుతుంది. చలి వాతావరణంతో గుడ్ల దిగుబడి తగ్గడం మార్కెట్లో డిమాండ్ ధర పెరగడానికి కారణంగా కనిపిస్తుంది. వంద గుడ్లు ఉత్పత్తయ్యే చోట 70కి పడిపోయిందని పౌండ్రీ నిర్వాహకులు చెప్తున్నారు. ఇదే సమయంలో ఇతర రాష్ట్రాల్లో డిమాండ్ నెలకొనడంతో ఇక్కడ ఉత్పత్తయ్యే గుడ్లను అసోం, బీహార్, కలకత్తా తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. ఉత్తరాంధ్ర, ఉభయగోదావరి జిల్లాల నుంచి కలిపి ఇతర ప్రాంతాలకు 1.1 కోట్ల గుడ్లు ఎగుమతి అవుతున్నాయని అంచనా. జిల్లాలో రోజు 20లక్షల వరకు గుడ్ల వ్యాపారం జరుగుతుంది. ఎల్‌నినో ప్రభావంతో గుడ్లు పెట్టే కోళ్లను మేపేందుకు అవసరమైన దాణా ధరలు పెరగడం, గుడ్డు ధరపై ప్రతికూల ప్రభావంచూపుతుందని వ్యాపారులు చెప్తున్నారు. నిన్న మొన్నటి వరకు రూ.6లు ఉన్న గుడ్డు ధర ప్రస్తుతం రూ.7.50లకు పలుకుతుంది. జనవరి వరకు ఇదే ధరలు కొనసాగే ఆస్కారం ఉందని గుడ్ల వ్యాపారి సుబ్బారావు పేర్కొన్నారు. కార్తీక మాసం ప్రారంభం కావడంతో కోడి మాంసం ధరలు తగ్గుముఖం పట్టాయి. నిన్నటి వరకు కేజీ మాంసం రూ.270లు ఉండగా, ప్రస్తుతం రూ.250కి పడిపోయింది. కార్తీక మాసం ముగిసే వరకు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉంది.

కలెక్టర్ ఉత్తర్వులతో పాపను దత్తత తీసుకున్న సాఫ్ట్‌వేర్ దంపతులు

ఒంగోలు, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి సమక్షంలో సోమవారం శిశు గృహలో ఉంటున్న ఏడాది వయసు గల పాపను అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రానికి చెందిన దంపతులు దత్తత తీసుకున్నారు. ప్రకాశం భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ బిడ్డకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఆ దంపతులకు సూచించారు. అమెరికాలో స్థిరపడిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగ దంపతులు రోహిత్, ప్రియాంక తెలంగాణ రాష్ట్రములోని వరంగల్ జిల్లా వాసులు. చిన్నతనములో అమెరికాకు వెళ్ళి స్థిరపడినారు. ఈ దంపతులకు చిన్న బిడ్డకు సంబంధించిన చట్టబద్ధ దత్తత ఉత్తర్వులను కలెక్టర్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ, సాధికారత అధికారిణి ఏ.పద్మ సునంద, జిల్లా బాలల సంరక్షణ అధికారి పి.దినేష్ కుమార్, శిశుగృహ సిబ్బంది పాల్గొన్నారు.

కొండపిలో సర్పంచ్‌కి 57 వార్డు నెంబర్లు117 నామినేషన్లు దాఖలు

కొండేపి, నవంబర్ 16, ప్రభాతవార్త



కొండేపి మండలంలోని18 పంచాయతీల రెండవ రోజు జరిగిన నామినేషన్ స్వీకరణలో సర్పంచ్ పదవికి 57 వార్డు నెంబర్లు పదవికి 117 నామినేషన్లు దాఖలైనట్లు ఇన్చార్జ్ ఎండిఓ రామకృష్ణ ఓ ప్రకటనలో తెలియజేశారు. తొలి రోజు సర్పంచ్ పదవికి నాలుగు నామినేషన్లు దాఖలుగా రెండవ రోజు దాఖలైన 57 నామినేషన్ తో కలిపి రెండో 61 నామినేషన్లు సర్పంచ్ పదవికి దాఖలైనట్లు ఆయన తెలిపారు.

కొండచిలువను పట్టుకున్న అటవీశాఖ బీట్ ఆఫీసర్ రమేష్

జె.పంగులూరు, నవంబర్ 16, ప్రభాతవార్త



మండలంలోని పంగులూరు మార్కెట్ యార్డు ప్రాంగణంలో కొండ చిలువను అటవీశాఖ బీట్ ఆఫీసర్ రమేష్ సోమవారం పట్టుకున్నారు. వివరాలు లోకి వెళ్తే పంగులూరు మార్కెట్ యార్డులో మురుసు తుపాను ప్రభావంతో విరిగిపడిన చెట్లను కూలీలతో మార్కెట్ యార్డు చైర్మన్ మంద నాగేశ్వరరావు శనివారం తొలగిస్తున్నాడు. ఈ క్రమంలో చెట్ల కింద కొండచిలువ చుట్టుకొని ఉండటం కూలీలు గుర్తించారు. ఈ విషయాన్ని చైర్మన్ నాగేశ్వరరావు దృష్టికి కూలీలు తీసుకెళ్లగా వారు అటవీ శాఖ సిబ్బందికి సమాచారా అందించారు. సమాచారాన్ని అందుకున్న అటవీశాఖ బీట్ ఆఫీసర్ రమేష్ మార్కెట్ యార్డులోని కొండచిలువను పట్టుకున్నారు. ఈ సందర్భంగా బీట్ ఆఫీసర్ రమేష్ మాట్లాడుతూ కొండచిలువ విషపూరితమైంది కాదని దీనివల్ల ప్రమాదం లేదని తెలిపారు. మండల పరిధిలో కొండచిలువను గుర్తిస్తే మాకు వెంటనే సమాచారాన్ని అందించాలన్నారు. పట్టుకున్న కొండచిలువను గొగ్రెపాడు రిజర్వాయర్‌లో వదిలేస్తామన్నారు.

కొత్తపట్నం మండలంలో భారీగా నామినేషన్లు

కొత్తపట్నం, నవంబర్ 16, ప్రభాతవార్త



కొత్తపట్నం మండలంలో భారీగా నామినేషన్ల ప్రక్రియ సోమవారం కొనసాగింది. మేళ తాళాలతో కొత్తపట్నం కె పల్లిపాలెం గ్రామా లు భారీగా జన సమీకరణతో సర్పంచ్ అభ్యర్థులను నామినేషన్ వేయడం జరిగింది అలాగే అన్ని గ్రామపంచాయతీలో పరిధిలో నామినేషన్ ప్రక్రియ కొనసాగింది. మండలంలో 15 పంచాయతీలకు గాను 47 మంది అభ్యర్థులు సర్పంచ్లకు పోటీ చేయటం అలాగే వార్డు మెంబర్లకు 153 మంది పోటీ చేసినట్లు తెలియజేశారు. మండలంలో ఎక్కువ శాతం ఏకగ్రీవాల కోసం చర్చలు జరుగుతున్నట్లు సమాచారం అధికార పార్టీ సర్పంచ్ గాను ప్రతిపక్షం వైస్ సర్పంచ్ గా పలు రకాలుగా చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. 15 పంచాయతీలలో సుమారుగా 10 పంచాయతీలు ఏకగ్రీవాలు జరిగే అవకాశం ఉన్నట్లు అంచనా.

ప్రకాశం వార్త
తెలుగు జాతీయ దినపత్రిక



చెరువును కబ్జా నుండి కాపాడండి

చీమకుర్తి, ప్రభాతవార్త




చీమకుర్తి కబ్జా కు గురి కాకుండా కాపాడాలని బిజెపి ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాసరావు కోరారు. పాటిమీద పాలెం వరకు ఉన్న పెద్ద చెరువు స్థలాన్ని పాటిమీదపాలెం సమీపాన చెరువు కట్టకు తారు రోడ్డుకు మధ్యన ఉన్న స్థలాన్ని కొందరు అక్రమార్కులు చదును చేసుకొని వరి కయిలు కట్టి ఆక్రమించాలని ప్రయత్నాలు చేస్తున్నా రన్నారు. తక్షణమే ఈ ఆక్రమనలను అరికట్టి ప్రభుత్వ చెరువు స్థలాన్ని కాపాడి చదును చేసిన అక్రమార్కులపై చట్టపరమైన తగు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను కోరారు.

పోరు వద్దు..ఏకగ్రీవమే ముద్దు..!

- ఖరీదుగా మారిన స్థానిక సంస్థల ఎన్నికలు
- స్థానిక ఎన్నికల లాగనే ఖర్చులు
- ఎంపీటీసీ స్థానానికి రూ.20లక్షలు
- భయపడుతున్న సర్పంచ్ ఆశావాహులు
- ప్రధాన పార్టీలకు తప్పని తిప్పలు
- గ్రామాల్లో పోటీ లేకుండా ఎంపికకు యత్నాలు

ఒంగోలు, ప్రభాతవార్త



ఒకప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలంటే లోకల్‌గా బలమున్న నాయకుడే ఆదిపత్యంగా ఉండేది. గ్రామాల్లో అందరికి అందు బాటులో ఉంటూ ప్రజా సమస్యలపై ఎవరు స్పందిస్తున్నారో వారికే ప్రజల మద్దతు ఉండేది. అప్పట్లో డబ్బుకు పెద్దగా ప్రాధాన్యం ఉండేది కాదు. కానీ మారుతున్న కాలంతో పాటు ఎన్నికల తీరు కూడా మారుతుంది. ఇటీవల ముగిసిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలే ఇందుకు ఉదాహరణ. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ దఫా పరిషత్ ఎన్నికల్లో నగదు ఏరులై పారింది. రాజకీయ పార్టీలే కాకుండా స్వతంత్రంగా నిలబడిన వ్యక్తులు కూడా డబ్బులు పంపిణీ చేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఒక్కో ఎంపీటీసీ స్థానానికి ప్రధాన పార్టీల అభ్యర్థులకు సరాసరి రూ.20లక్షలకు పైగా ఖర్చైనట్లు తెలుస్తోంది. ఈ లెక్కన ఒక మండలంలో ఒక పార్టీకి రూ.3కోట్లకు పైగానే ఖర్చు అయిందనమాట. ఇక ప్రచార ఖర్చులు ఇందుకు అదనం. సాధారణ ఎన్నికల మాదిరిగా ఎన్నికల జరిగిన తీరు రాజకీయ విశ్లేషకులను కూడా ఆశ్చర్యానికి గురి చేశాయి. స్థానిక సంస్థల ఎన్నికలే ఇంత ఖరీదుగా మారిన నేపథ్యంలో ప్రస్తుతం పంచాయతీ ఎన్నికలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. పరిషత్ ఎన్నికల ఖర్చును చూసిన వారు పంచాయతీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండడమే మంచిదన్న అభిప్రాయానికి వస్తున్నారు. సర్పంచ్‌గా పోటీ చేయాలనుకుంటున్న ఆశావాహులు కూడా ఖర్చు విషయంలో తీవ్రంగా కలతచెందుతున్నారు. సర్పంచ్ అభ్యర్థికి కూడా కనీసం చిన్నపంచాయతీలకే రూ.10లక్షలు ఖర్చుఅవు తుందన్న అంచనా. ఇక మేజర్ పంచాయతీల్లో ఖర్చుల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇలా భారీ ఖర్చులు ప్రధాన రాజకీయ పార్టీలకు కూడా పెద్ద ఇబ్బందిగా మారాయి. చాలా వరకు నగదును ముఖ్య నేతలు సర్దుబాటు చేయాల్సి వస్తోంది. అయితే పరిషత్ ఎన్నికలు పార్టీ గుర్తులపై జరగడంతో ప్రధాన పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ముఖ్య నేతలు పట్టునిలుపుకు నేందుకు గట్టిగా పోటీకి దిగారు. కానీ ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు ఇండిపెండెంట్‌గా జరుగుతాయి. ఇక్కడ పార్టీలకు సంబంధం ఉండదు. పలానా పార్టీ ఇన్ని స్థానాలను గెలిచిందన్న లెక్క ఉండదు. దీంతో పంచాయతీ ఎన్నికలపై ప్రధాన పార్టీల ముఖ్య నేతల్లో ఏకగ్రీవ ఆలోచన జరుగుతుంది. పిల్లెనిన్ని ఎక్కువ స్థానాలు ఏకగ్రీవమైతే మంచిదన్న అభిప్రాయాన్ని వారు అంతర్గతంగా వ్యక్తం చేస్తున్నారు. మేజర్ పంచాయతీల్లో పోటీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నప్పటికి చిన్నపంచాయతీలకు ఏకగ్రీవం చేసుకునే పనిలో ఉన్నారు. ప్రభుత్వం కూడా ఏకగ్రీవ పంచాయతీలకు ఈ దఫా ప్రోత్సాహకాలను భారీగా పెంచింది. కొన్ని చోట్ల గ్రామాల్లో అన్ని పార్టీల నేతలు కలిసి మాట్లాడుకుంటున్నారు. మరి కొన్ని గ్రామాల్లో యువత ఏకగ్రీవాల కోసం ప్రయత్నాలు చేస్తుండడం విశేషం. గత రెండు రోజుల నుంచి తొలి విడత ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ స్వీకరణ మొదలైంది. మరి ఇందులో ఎన్ని ఏకగ్రీవమవుతాయో ఎన్నింటిలో పోటీ ఉంటుందో మరో ఒక రోజులో తేలనుంది. గతంలో 192 పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి.

కందుకూరుకు మొత్తం 221నామినేషన్లు

- చైర్మన్‌కు 13,వార్డులకు 208

కందుకూరు, నవంబరు 16, ప్రభాతవార్త



కందుకూరు మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్ పదవులకు సోమవారం నామినేషన్ ఘట్టం పూర్తయ్యేసరికి మొత్తం 221మంది నామినేషన్‌లు వేశారు. ఇందులో చైర్మన్‌కి 13మంది, కౌన్సిలర్లుకు 208మంది దాఖలు చేశారు.కూటమి నుంచి చైర్మన్ అభ్యర్థిగా పిడికిటి వెంకటేశ్వర్లు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుతోపాటు పలువురు తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.అదేవిధంగా 3వరోజునే చైర్మన్ అభ్యర్థిత్వానికి 10మంది నామినేషన్‌లు వేశారు.ఇప్పటివరకు మొత్తం 13మంది నామినేషన్‌లు వచ్చాయి. ఇందులో దివి సౌభాగ్యలక్ష్మి,గ్యారా మాధవి, పిడికిటి లావణ్య, సయ్యద్ గౌసేమొహిద్దీన్, పువ్వాడి వెంకట రమణయ్య, వల్లూరి కోటేశ్వరరావు,వల్లూరి వసంతలక్ష్మి,షేక్ రఫి, పెయ్యల రమేష్,నాగళ్ల నారయ్య, షేక్ సుల్తాన్,సయ్యద్ నసీమా అనువారులు నామినేషన్‌లు వేశారు. అదేవిధంగా 40వార్డులకుగానూ టీడీపీనుంచి 79మంది, వైసీపీ నుంచి 96,బీజేపీ నుంచి 5 ఇండిపెండెంట్లుగా 16,జనసేన నుంచి 6,సీపీఎం 2. సీపీఐ 4 చొప్పున నామినేషన్‌లు దాఖలు చేశారు.

సమకాలీన అంశాలపై విద్యార్థులకు అవగాహన

- హైస్కూలులో డీప్యూటీ డీఈవో రవి

కందుకూరు, నవంబరు 16, ప్రభాతవార్త



పాఠ్యాంశాలతోపాటు సమకాలీన అంశాలపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని కందుకూరు డివిజన్ డీప్యూటీ డీఈవో టి.రవి అన్నారు. సోమవారం కందుకూరు బాలుర పాఠశాలలో హెచ్ఎం ఎం.రమణయ్య అధ్వర్యంలో భారతరాజ్యాంగ దినోత్సవంపై విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలను పోటీలు నిర్వహించారు. నియోజకవర్గస్థాయిలో జరిగిన ఈ పోటీలలో పలు ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలకు చెందిన పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 10 మంది విద్యార్థులను తదుపరి దశకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా టి.రవి మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు దేశ చరిత్ర,రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగా హన పెంపొం దించుకోవాలని సూచించారు. ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, వేదికపై మాట్లాడే నైపుణ్యాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈఓలు ఎంఎన్‌కె.శర్మ, సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు సిహెచ్ వెంకటేశ్వర్లుతోపాటు పలువురు అధ్యాపకులు, రెవిన్యూ అధికారి పి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి బ్యాస్కెట్‌బాల్ పోటీలు: కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి అండర్-17.అండర్-14 బాస్కట్‌బాల్ ఎంపికలుకు జిల్లా నలుమూలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు.ప్రధానోపాధ్యాయులు ఎం.రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎంఈవోలు ఎంఎస్‌కె.శర్మ, సుబ్బారెడ్డిలు ప్రారంభించారు.ఎస్‌జిఎఫ్ఐ జిల్లా సెక్రెటరీ ఎం రాజ్యలక్ష్మి మరి ఒక సెక్రటరీ పి.శివశంకర్ వ్యాయామఉపాధ్యాయ సంఘం మాజీ రాష్ట్ర సెక్రటరీ వై సీనయ్య జిల్లా అధ్యక్షులు ఎన్ చిరంజీవి రెడ్డి బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ టి సుబ్బారావు పాల్గొన్నారు. ఎంపికైన అండర్-17 విద్యార్థులు ఈ నెల 19నుంచి 21వ తేదీ వరకు కర్నూలులో అండర్-14 జట్టుకు 21 నుండి 23వ తేదీ వరకు పశ్చిమగోదావరి జిల్లా మాటేరులో జరుగు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల స్టాఫ్ సెక్రటరీ చిత్తారు వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు వ్యాయామ ఉపాధ్యాయులుతోపాటు బాలురు పాఠశాల ఫస్ట్ అసిస్టెంట రాంబాబు పాల్గొన్నారు.

శివాలయాల్లో కార్తీకమాసం వేడుకలు

కొండపి, నవంబర్ 16, ప్రభాతవార్త



కార్తీకమాసం పర్వదినం సందర్భంగా మండలంలోని పలు శివాలయాల్లో కోటి సోమవారం వేడుకలు భక్తుల నిర్వహించారు. శివాలయాల్లో మహిళా భక్తులు వేకువజామునే ఆలయంలో కార్తీక దీపాలు వెలిగించి శివనామస్మరణ చేశారు. కార్తీకమాసం సందర్భంగా కే ఉప్పలపాడు శివాలయంలో ఆలయ పూజారి రాఘవేంద్ర శర్మ స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. మండలం లోని అన్ని శివాలయాలు కార్తీక మాసం సందర్భంగా శివనామస్మరణతో మార్మోగాయి.

మణికేశ్వర ఆలయంలో ఘనంగా కోటి సోమవారం పూజలు

అద్దంకి, నవంబరు 16, ప్రభాతవార్త



మండలంలోని మణికేశ్వర గ్రామంలో వేంచేసి యున్న శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీక మాస కోటి సోమవారం సందర్భంగా భక్తులు

పొగాకు కొనుగోళ్ళు

ప్రభుత్వం నిర్దేశించిన ధరలలో కొనుగోలు చేయాలి: కలెక్టర్

ఒంగోలు, ప్రభాతవార్త



ప్రైవేటు కంపెనీ వాళ్లతో వివరంగా చర్చించి జిల్లాలో పొగాకు కొనుగోలు సంబంధించి సముచిత రీతిలో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజబాబు సంబంధిత అధికారిని ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల అధికారులు, టొబాకో బోర్డు వారితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు పంటని ఎక్కువ వేయకుండా చూడాలని తగిన అనుమతులు లేకుండా పొగాకు పంట వేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అట్టివారికి ప్రభుత్వం నిర్దేశించిన ధరలు చెల్లించడం జరుగదని ఆయన ఉద్ఘాటించారు. పొగాకు కొనుగోలు కేంద్రాల వద్ద వ్యవసాయ శాఖ ప్రత్యేక అధికారులను ఉంచడం జరిగిందని కొనుగోలు విషయమై వారితో చర్చించి వారి సూచనలు సలహాలు రైతులు తీసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు. మండలాల వారీగా సర్వే నిర్వహించి ఎంతమంది టొబాకో పంటలను వేస్తున్నారు గుర్తించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

భారీ వర్షాలు నేపథ్యంలో ముందస్తు చర్యలుः

తుఫాను ప్రభావం వల్ల జిల్లాలో భారీ వర్షాలు రానున్నాయని నష్ట నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వ్యవసాయ, హార్టికల్చర్, మత్స్యశాఖ, ఇతర శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉందని తదనుగుణంగా నష్ట నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మత్స్యకారులను అప్రమత్తం చేయాలని సముద్రంలో ఎవరు వెళ్లకుండా చూడాలని సంబంధిత అధికారికి సూచించారు. చేపల వేటకై ఉపయోగించే బోట్లను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆయన సూచించారు. పంట పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా సెల్ టవర్ల వద్ద విద్యుత్ సప్లై కు ప్రత్యామ్నాయం తీసుకోవాలని జనరేటర్లు ఏర్పాటు చేసుకొని సమాచార లోపం లేకుండా చూడవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి శ్రీనివాసరావు, హార్టికల్చర్ అధికారి గోపీనాథ్, మత్స్య శాఖ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

6:6.qxd 11/16/2026 11:38 PM Page 1

కార్తీక కోటి సోమవారం...

- భవానీ శంకర స్వామికి ప్రత్యేక పూజలు

- భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్న భక్తులు.. తీర్థప్రసాదాల స్వీకరణ



కనిగిరి, నవంబర్16, ప్రభాతవార్త

కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా స్థానిక శ్రీ షిరిడీ సాయిబాబా దేవస్థానంలో కొలువైన శ్రీ భవానీ శంకర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. శ్రీ షిరిడీ సాయిబాబా దేవస్థాన కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసి,పూజా కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.

కలెక్టర్‌కు టీడీపీ ఫారం - ఏ.. ఎమ్మెల్యే ఉగ్ర మర్యాదపూర్వక భేటీ



కనిగిరి, నవంబర్16, ప్రభాతవార్త

మార్కాపురం జిల్లా కలెక్టర్ విజయ సునీతను ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఫారంతిను కలెక్టర్‌కు అందజేశారు. పార్టీ అధ్యక్షుడి హోదాలో పార్టీ తరఫున ఫారంతి పత్రాన్ని సమర్పించారు.

గుడిపాడు సర్పంచ్ అభ్యర్థిగా మూలే జ్యోతి శ్రీనివాసరెడ్డి నామినేషన్

- టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి తాళ్లూరులో నామినేషన్ దాఖలు



కనిగిరి, నవంబర్16, ప్రభాతవార్త

కనిగిరి మండలం గుడిపాడు పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మూలే జ్యోతి శ్రీనివాసరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో,కనిగిరి మండల టీడీపీ అధ్యక్షులు కొండా కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నామినేషన్ కార్యక్రమానికి బయలుదేరారు. అనంతరం తాళ్లూరులోని స్వర్ణ గ్రామ సచివాలయంలో మూలే జ్యోతి శ్రీనివాసరెడ్డి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ రామచంద్రయ్య గృహప్రవేశ వేడుకలో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

- కుటుంబ సభ్యులతో కలిసి హాజరు.. నూతన దంపతులకు పట్టు వస్త్రాల అందజేత



కనిగిరి, నవంబర్16, ప్రభాతవార్త

మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య నూతన గృహప్రవేశ వేడుక సోమవారం కడప పట్టణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కనిగిరి మాజీ ఎమ్మెల్యే,విశాఖపట్నం పార్లమెంట్ వైఎస్సార్సీపీ పరిశీలకులు కదిరి బాబురావు కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య కుటుంబ సభ్యులకు పట్టు వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కదిరి ప్రకాశరావు, కదిరి పార్థసారధి, నయనార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అన్నంతో అనుబంధం.. సేవతో సంతోషం పంచుతున్న స్నేహహస్తం!

- ప్రతి సోమవారం కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత భోజన వసతి



కనిగిరి, నవంబర్16, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులు, నిరుపేదల ఆకలి తీర్చేందుకు స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం ఉచిత భోజన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఆసుపత్రి ఆవరణలో అన్నదానం చేపట్టారు.ట్రస్ట్ కన్వీనర్ సుధీర్ బాబు కుటుంబ సభ్యులు స్వయంగా తయారు చేసిన భోజనాన్ని ట్రస్ట్ సభ్యులు రోగులు, వారి బంధువులు, పేదలకు వడ్డించారు.ఈ సందర్భంగా వారితో ఆప్యాయంగా మాట్లాడి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే వారికి భోజన సదుపాయం లేక ఇబ్బందులు పడే సమయంలో ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటోంది.ఈ సందర్భంగా సుధీర్ బాబు మాట్లాడుతూ పేదలకు ఆహారం అందించడం ఎంతో సంతృప్తినిస్తోందని, చిన్నపాటి సహాయం కూడా ఆపదలో ఉన్నవారికి ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు. ఈ సేవా కార్యక్రమాన్ని ప్రతి సోమవారం నిరంతరంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది, స్నేహహస్తం సభ్యులు మీరా మొహిద్దిన్, గౌస్, కిషోర్ బాబు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లూరులో వైసీపీ శ్రేణుల సందడి.. పెద్ద బయన్న నామినేషన్

- ర్యాలీగా తరలివచ్చి మద్దతు తెలిపిన నాయకులు, కార్యకర్తలు



కనిగిరి, నవంబర్16, ప్రభాతవార్త

మండలంలోని తాళ్లూరు పంచాయతీ వైఎస్సార్సీపీ సర్పంచ్ అభ్యర్థిగా మూలే పెద్ద బయన్న సోమవారం నామినేషన్ దాఖలుచేశారు.స్వర్ణ గ్రామ కార్యాలయంలో ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు ర్యాలీగా తరలివచ్చి పెద్ద బయన్నకు మద్దతు ప్రకటించారు. పార్టీ శ్రేణుల నినాదాలు,సందడి మధ్య నామినేషన్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.ఈ కార్యక్రమంలో మాజీ తాళ్లూరు సర్పంచ్ మూలే మాలకొండ రెడ్డి, వైఎస్సార్సీపీ జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ చిన్న పాచ్చ సాహెబ్ (సన్నీ), గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ ఖాజా రహమతుల్లా, సంగన గురు బ్రహ్మారెడ్డి, సంగన బాలు కోటిరెడ్డి, సంగన రామిరెడ్డి, బాలు రమణారెడ్డి, పాలూరి బుజ్జి, పాలూరి పెద్ద నాగిరెడ్డి, పాలూరి శ్రీనివాస్ రెడ్డి, అబూ సలేం, సిమన్, కన్నబాబు, జి.వెంకటేశ్వర్లు, గంగవరపు సుబ్బారెడ్డి, గంగవరపు మాలకొండయ్యతో పాటు పంచాయతీకి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

25 వ వార్డు టీడీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన బత్తుల సౌదామని

- జనసంద్రంగా మారిన వెలిగొండ ప్రాజెక్టు కార్యాలయ పరిసరాలు

- అభ్యర్థికి అండగా నిలిచిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, బత్తుల వెంకటేష్ యాదవ్



పొదిలి, నవంబర్16, ప్రభాతవార్త

పొదిలి నగర పంచాయతీ ఎన్నికల సమరంలో తెలుగుదేశం పార్టీ తన సత్తా చాటుతోంది. 25వ వార్డు కౌన్సిలర్ స్థానానికి టీడీపీ అభ్యర్థిగా రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బత్తుల వెంకటేష్ యాదవ్ సతీమణి బత్తుల సదామని అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు.కూటమి నాయకులు, కార్యకర్తల కోలాహలం మధ్య ర్యాలీగా బయలుదేరిన ఆమె, మార్కాపురం కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న వెలిగొండ ప్రాజెక్టు కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను అందజేశారు.ఈ నామినేషన్ కార్యక్రమం కూటమి పార్టీల ఐక్యతకు, బలప్రదర్శనకు వేదికగా నిలిచింది. నినాదాలతో హోరెత్తిన ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బత్తుల వెంకటేష్ యాదవ్‌లతో పాటు స్థానిక ముఖ్య నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సౌదామనికి సంపూర్ణ సంఘీభావం తెలిపారు. 25వ వార్డులో టీడీపీ జెండా ఎగురవేయడం ఖాయమని నేతలు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.

2వ వార్డు టీడీపీ అభ్యర్థిగా శ్రీరామ రమణమ్మ నామినేషన్

- భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులు

- వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని అభ్యర్థి హామీ



పొదిలి, నవంబర్16, ప్రభాతవార్త

నగర పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 2వ వార్డు కౌన్సిలర్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కాటూరి చిన్న నారాయణస్వామి కుమార్తె శ్రీరామ రమణమ్మ సోమవారం తన నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజల కోలాహలం మధ్య ఆమె ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. నామినేషన్ దాఖలుకు ముందు పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చి అభ్యర్థికి సంఘీభావం తెలిపారు. తెలుగుదేశం పార్టీ జెండాలు, నినాదాలతో ర్యాలీగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. కాటూరి చిన్న నారాయణస్వామి కుటుంబానికి వార్డులో ఉన్న ఆదరణ, పార్టీ బలం తమ విజయానికి బాటలు వేస్తాయని నేతలు ధీమా వ్యక్తం చేశారు. నామినేషన్ అనంతరం శ్రీరామ రమణమ్మ మాట్లాడుతూ తనపై నమ్మకంతో టికెట్ కేటాయించిన తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. 2వ వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే, వార్డులో నెలకొన్న తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు వంటి మౌలిక సదుపాయాల సమస్యలను తక్షణమే పరిష్కరించి, ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

పొదిలి 6వ వార్డు వైసీపీ బరిలో షేక్ షమీల

- మార్కాపురం వెలిగొండ ప్రాజెక్ట్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు

- తల్లి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న వర్షం ఫిరోజ్, పార్టీ శ్రేణులు



పొదిలి, నవంబర్16, ప్రభాతవార్త

పొదిలి నగర పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల పర్వం ఊపందుకుంది. నగర పంచాయతీలోని 6వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా వర్షం ఫిరోజ్ తల్లి షేక్ షమీల తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. మార్కాపురం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న వెలిగొండ ప్రాజెక్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకున్న షేక్ షమీల,ఎన్నికల నిబంధనల ప్రకారం తన నామినేషన్ సెట్లను అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక వైసీపీ నాయకులు, 6వ వార్డు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆమెకు మద్దతు తెలిపారు. వార్డు అభివృద్ధి లక్ష్యంగా ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లు ఈ సందర్భంగా అభ్యర్థి షమీల పేర్కొన్నారు.

పొదిలి నగర పంచాయతీ బరిలో కూటమి శంఖారావం

- అట్టహాసంగా సాగిన టీడీపీ అభ్యర్థి వరికుంట్ల అనిల్ నామినేషన్ ర్యాలీ

- విశ్వనాథపురం ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

- మార్కాపురానికి భారీ వాహనాల తరలి వెళ్ళిన కూటమి నాయకులు



పొదిలి, నవంబర్16, ప్రభాతవార్త

పొదిలి నగర పంచాయతీ ఎన్నికల సమరంలో తెలుగుదేశం, జనసేన కూటమి తన బలాన్ని చాటుకుంది.టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన వరికుంట్ల అనిల్ (పండు) నామినేషన్ దాఖలు కార్యక్రమం సోమవారం అత్యంత కోలాహలంగా, జనసందోహం మధ్య సాగింది.నామినేషన్ పత్రాలు సమర్పించేందుకు బయలుదేరే ముందు, విశ్వనాథపురంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయంలో పూజా కార్యక్రమాల అనంతరం, వరికుంట్ల అనిల్ నాయకత్వంలో నాయకులు, కార్యకర్తలు భారీ వాహనాల్లో మార్కాపురంలోని నామినేషన్ కేంద్రానికి తరలివెళ్లారు. దారి పొడవునా కూటమి శ్రేణుల నినాదాలు, వాహనాల కోలాహలంతో పొదిలి నుంచి మార్కాపురం వరకు ఎన్నికల వాతావరణం వేడెక్కింది. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాం సాహెబ్, జనసేన జెడ్పీటీసీ మద్దుల శ్రీనివాసులు, మాజీ జెడ్పీటీసీ కాటూరి పెదబాబు, మాజీ ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మొహమ్మద్, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు ఎర్రంరెడ్డి, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా,ఏఎంసీ డైరెక్టర్ రోళ్ళ శ్రీను, ఐకాన్ స్టార్ వరికుంట్ల నిరంజన్, షేక్ మౌలాలి, వీరిశెట్టి సురేష్, పోల్లా నరసింహారావు యాదవ్, కల్లూరి సోమయ్య, పోలేరమ్మ దేవస్థానం చైర్మన్ ముని శ్రీనివాసులు, ఆకుపాటి రవి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పొదిలి చైర్మన్ పీఠానికి నామినేషన్ల జోరు

- టీడీపీ అభ్యర్థిగా వరికుంట్ల అనిల్ నామినేషన్



పొదిలి, నవంబర్16, ప్రభాతవార్త

పొదిలి నగర పంచాయతీ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు తెలుగుదేశం పార్టీ తన అభ్యర్థిని ఖరారు చేసి నామినేషన్ ప్రక్రియను పూర్తి చేసింది. కూటమి బలపరిచిన టీడీపీ చైర్మన్ అభ్యర్థిగా వరికుంట్ల అనిల్ పండు) సోమవారం తన నామినేషన్ దాఖలుచేశారు.పార్టీశ్రేణులు,కూటమినేతల కోలాహలం మధ్య ఆయన మార్కాపురం కలెక్టర్ కార్యాలయంలోని నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. అక్కడ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను అధికారికంగా అందజేశారు.అనిల్ నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గ ముఖ్య నేతలు భారీగా తరలివచ్చి తమ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు,ఎమ్మెల్సీ వీటీ నాయుడు, జెడ్పీ చైర్మన్ కందుల రామిరెడ్డి, మార్కాపురం మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ మల్లికార్జున,ఏఎంసీ చైర్మన్ వెంకటరెడ్డి,ఎమ్మెల్యేకందుల సతీమణి వసంత లక్ష్మీ, డాక్టర్ స్వర్ణ గీత, వరికుంట్ల సతీమణి సురేఖ, ఐకాన్ స్టార్ వరికుంట్ల నిరంజన్, పొదిలి ఏఎంసీ చైర్మన్ ఇమాం సాహెబ్, ఎత్తున కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నారాయణస్వామి ఆలయంలో దేవాదాయ శాఖ ఏసీ విచారణ

- చిన్న ఆదినారాయణ పై వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేస్తున్న ఏసి అమర్నాథ్



సీఎస్‌పురం, నవంబర్16, ప్రభాతవార్త

మండలంలో ప్రసిద్ధి చెందిన మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ గద్దె వెంకట అమర్నాథ్ సోమవారం విచారణ చేపట్టారు.నారాయణస్వామి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తగా ఉన్న కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆలయంలో అక్రమాలకు పాల్పడుతున్నారని మిట్టపాలెం గ్రామానికి చెందిన టీ నాగరాజు దేవాదాయ శాఖ కమిషనర్ ఆఫీసులో గ్రీవెన్స్ సెల్ లో ఇటీవల ఫిర్యాదు చేశారు. స్వామివారికి భక్తులు సమర్పించిన వెండి, బంగారం, రాగి బిందె తదితర విలువైన వస్తువులను హుండీల ఆదాయం లెక్కింపు సమయంలో లెక్కచూపకుండా చిన్న ఆదినారాయణ తీసుకున్నారని, అలాగే బియ్యం, గృహోపకరణ వస్తువులు తీసుకుంటున్నారని, భక్తులు ఇచ్చిన నగదును తన స్వంత అకౌంట్ లో వేసుకుంటున్నారని నాగరాజు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. నాగరాజు చేసిన ఫిర్యాదు పై ఏసీ సోమవారం విచారణ చేపట్టారు. ఆలయంలో ఉన్న రికార్డులను పరిశీలించారు. ఆలయ ఈఓ, మరియు సిబ్బంది, గ్రామస్తులను విచారించారు. ఫిర్యాదు దారు నాగరాజు వద్ద, అలాగే వ్యవస్థాపక ధర్మకర్త చిన్న ఆదినారాయణ వద్ద స్టేట్మెంట్‌లను రికార్డు చేశారు. విచారణ నివేదికను కమిషనర్ కు అందజేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సూపరిండెంట్ శ్రీధర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఈఓ గిరిరాజు నరసింహబాబు, ఆలయ మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

రెండో రోజు నామినేషన్ల వెల్లువ

- సర్పంచ్‌లకు 69, వార్డు సభ్యులకు 172 దాఖలు



పొన్నలూరు, నవంబర్ 16,ప్రభాతవార్త

పొన్నలూరు మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో రెండో రోజు భారీ స్పందన కనిపించింది. సోమవారం సర్పంచ్ పదవులకు 69, వార్డు సభ్యుల స్థానాలకు 172 నామినేషన్లు దాఖలయ్యాయి. తొలిరోజైన ఆదివారం సర్పంచ్ స్థానాలకు 7,వార్డు సభ్యుల స్థానాలకు 14 నామినేషన్లు మాత్రమే అందగా, రెండో రోజు అభ్యర్థుల నుంచి పెద్ద సంఖ్యలో నామినేషన్లు అందాయి.దీంతో రెండు రోజుల్లో కలిపి సర్పంచ్ స్థానాలకు 76, వార్డు సభ్యుల స్థానాలకు 186 నామినేషన్లు నమోదయ్యాయి. మండలంలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలో ఎన్నికల సందడి నెలకొంది. మంగళవారం నామినేషన్ల స్వీకరణకు చివరి రోజు కావడంతో మరింత మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉంది.

ఎమ్మెల్యే ఏలూరి కృషితో వ్యవసాయ విద్యుత్ పునరుద్ధరణ పనులకు వేగం

- పక్క జిల్లాల నుంచి 120 మంది విద్యుత్ సిబ్బంది రాక

- నాలుగు బృందాలుగా పనులు

మార్కూరు, నవంబర్16, ప్రభాతవార్త

మురసు తుపాను ప్రభావంతో దెబ్బతిన్న వ్యవసాయ విద్యుత్ సరఫరా వ్యవస్థ పునరుద్ధరణ పనులను వేగవంతం చేసేందుకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇందులో భాగంగా పక్క జిల్లాల నుంచి అదనంగా 120 మంది విద్యుత్ సిబ్బందిని రప్పించి, నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి పనులు చేపట్టారు.ద్రోణాదుల సబ్‌స్టేషన్ పరిధిలోని ద్రోణాదుల, కోలలపూడి గ్రామాల్లో వ్యవసాయ విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు ఈ బృందాలు యుద్ధప్రాతిపదికన పనిచేస్తున్నాయి.విధుల నిర్వహణ కోసం వచ్చిన 120 మంది సిబ్బందికి ద్రోణాదుల కల్యాణ మండపంలో బస ఏర్పాటు చేయడంతో పాటు, అక్కడే భోజన సదుపాయాలు కల్పించారు.రైతులకు వీలైనంత త్వరగా వ్యవసాయ విద్యుత్ సరఫరాను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో అధికారులు, విద్యుత్ సిబ్బంది సమన్వయంతో పనులు కొనసాగిస్తున్నారు. మరో ఐదు రోజుల్లో ఈ ప్రాంతంలోనివ్యవసాయ విద్యుత్ పునరుద్ధరణ పనులన్నింటినీ పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవతో అదనపు సిబ్బంది, అవసరమైన వసతులు సమకూరడంతో పునరుద్ధరణ పనులకు వేగం పెరిగింది.మిగిలిన గ్రామాల్లో విడుదల వారీగా పునరుద్ధరణ పనులు చేపట్టనున్నారుఎమ్మెల్యే ఏలూరి ఆదేశాలతో విద్యుత్ ఉద్యోగులు సిబ్బందికి నాణ్యమైన భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు.రైతన్నల శ్రేయస్సు లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్నారు.

బొబ్బేపల్లి సర్పంచ్ అభ్యర్థిగా పెంటేల రామారావు నామినేషన్ దాఖలు



మార్కూరు, నవంబర్16, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బొబ్బేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పెంటేల రామారావు, సోమవారం నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి శ్రేణులు ఆయనకు మద్దతుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు తేలప్రోలు సాంబశివరావు, కావూరి గోపి,దొడ్డ రామకృష్ణ,దండా శ్రీకాంత్,గుర్రం కోటేశ్వరరావుతో పాటు బొబ్బేపల్లి గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజు కొనసాగిన గ్రంథాలయ వారోత్సవాలు



మార్కూరు, నవంబర్16, ప్రభాతవార్త

మార్కూరులోని శాఖా గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం మూడో రోజు కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రంథాలయాల ప్రాముఖ్యత, అభివృద్ధి కోసం గ్రంథాలయాలు అందిస్తున్న సేవలు మరియు వాటి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ చేయాల్సిన కృషి గురించి వివరించడం జరిగింది.అనంతరం విద్యార్థుల్లో ప్రతిభను, సృజనాత్మకతను వెలికితీసే ఉద్దేశంతో వివిధ పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మొత్తం 25 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మార్కూరు మండలంలో నామినేషన్ల పర్వం







మార్కూరు, నవంబర్16, ప్రభాతవార్త

మార్కూరు మండలంలో నామినేషన్ల పర్వం సోమవారం ఊపందుకున్నాయి. టీడీపీ, జనసేన, బీజేపీ, వైసీపీ, తదితర పార్టీల సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేశారు. వలపర్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కూటమి బలపరిచిన జంజనం బుల్లోడు సతీమణి జంజనం పద్మ నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. మార్కూరు సర్పంచ్ అభ్యర్థి గౌతుకట్ల వీరాంజనేయులు నామినేషన్ దాఖలు చేశారు. మార్కూరు మండలం నాగరాజుపల్లి తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా భుక్యా రాజానాయక్ నామినేషన్ వేశారు. ఇసుక దర్శి తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కామేపల్లి పద్మ నామినేషన్ దాఖలు చేశారు.

పుణ్యక్షేత్రాలు దర్శించుకునే భక్తులు విధిగా హెల్మెట్ ధరించాలి

- ఎస్ఐ వెంకటేశ్వర రెడ్డి



సీఎస్‌పురం, నవంబర్16, ప్రభాతవార్త

కార్తీకమాసం సందర్భంగా పుణ్యక్షేత్రాలను సందర్శించే భక్తులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ పి వెంకటేశ్వర రెడ్డి తెలిపారు.స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం విలేకరులతో మాట్లాడారు. సిఎస్ పురం మండల పరిధిలో ప్రసిద్ధి చెందిన భైరవకోన పుణ్యక్షేత్రం మరియు మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి దేవాలయాలను కార్తీకమాసం సందర్భంగా పెద్దసంఖ్యలో అయ్యప్ప స్వాములుమరియు ఇతర భక్తులు దర్శించుకుంటున్నారన్నారు. ఈ పుణ్యక్షేత్రాలను దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ద్విచక్ర వాహనాలపై వస్తున్న నేపథ్యంలో,రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు. ద్విచక్ర వాహనదారులు తమ భద్రతతో పాటు తమ కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని హెల్మెట్ ధరించాలని, అతివేగం మరియు అజాగ్రత్త డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని ఆయన సూచించారు.

భక్తులతో పోటెత్తిన శివాలయాలు

- భక్తి శ్రద్ధలతో కార్తిక సోమవారం

కొనకనమిట్ల, నవంబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని ఎదురాళ్లపాడు సంగమేశ్వర, కొనకనమిట్ల, సల నూతల, రామలింగేశ్వర ఆలయాల్లో, బ్రాహ్మణపల్లి శివాలయం, పెదారికట్ల రాజ నాగేశ్వరి ఆలయాల్లో కార్తీక సోమవారం సందర్భంగా ఉదయం నుంచి ఆయా ఆలయాల్లో మహిళా భక్తులు పోటెత్తారు. వేకుజామునే ఆలయాల వద్దకు చేరుకొని కార్తీక దీపాలను వెలిగించి మొ క్కులు తీర్చుకున్నారు. అర్చకులు మంత్రోచ్చరణతో పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కొనకనమిట్ల, పుట్లూరివారిపల్లి కూడలిలోని రామదూతక్షేత్రంలో కార్తిక సోమవారం వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

7:7.qxd 11/16/2026 11:40 PM Page 1

సర్పంచ్ ఎన్నికలలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

- త్రిపురాంతకం మండల స్థాయి వైసిపి నాయకుల, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో శాసనసభ్యులు బూచేపలి శివప్రసాద్ రెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్



త్రిపురాంతకం, నవంబర్ 16,ప్రభాతావార్త

త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామస్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ప్రకాశం జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మరియు యర్రగొండపాలెం శాసనసభ్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్‌లు సూచించారు. త్రిపురాంతకంలోని అన్నదాన సత్రంలో సోమవారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల స్థాయి నాయకులు మరియు కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా ప్రకాశం జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, మరియు యర్రగొండపాలెం శాసనసభ్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొని పార్టీ నాయకులు,కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామస్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి గ్రామంలో నాయకులు ఐక్యతతో బలంగా నిలబడాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ, గ్రామస్థాయి పార్టీ బలోపేతం, నాయకులు మరియు కార్యకర్తల బాధ్యతలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో త్రిపురాంతకం మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు,వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలు

- వాస్తవ నిర్ధారణతో కూడిన వార్తా ప్రచురణకు జర్నలిస్టులు ప్రాధాన్యత ఇవ్వాలి

- కలెక్టర్ విజయ సునీత

మార్కాపురం, నవంబరు 16,ప్రభాతవార్త

జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్కాపురం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎం విజయ సునీత మాట్లాడుతూ వార్తలను ప్రచురించే ముందు జర్నలిస్టులు క్షేత్రస్థాయిలో వాస్తవాలను పూర్తిస్థాయిలో నిర్ధారించుకోవాలని సూచించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్న మీడియా పాత్ర అభినందనీయమన్నారు. సమాజంలో బాధ్యతాయుతమైన జర్నలిజం ఎంతో అవసరమని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికల పాత్ర అత్యంత కీలకమని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ జర్నలిస్టులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు మాట్లాడుతూ సోషల్ మీడియా ప్రభావం రోజురోజుకూ పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులు వార్తలను వేగంగా అందించడంతో పాటు వాటి నిజానిజాలను నిర్ధారించుకోవడానికి సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జర్నలిజం విలువలను కాపాడుతూ ప్రజలకు విశ్వసనీయమైన సమాచారాన్ని అందించాలని పిలుపునిచ్చారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ప్రెస్‌క్లబ్‌లో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, జర్నలిస్టులు పాల్గొన్నారు. ఫొటో05

మార్కాపురం వార్త



ప్రత్యేక పూజలు నిర్వహించిన దారపనేని



పామూరు, నవంబర్16, ప్రభాతవార్త

కనిగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ సోమవారం పామూరు పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధి లో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, ఆశీస్సులు పొందారు. అనంతరం స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అయ్యప్ప స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించారు.

హనుమంతాపురం సర్పంచ్ బరిలో బుర్రి గురవయ్య

- ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర ఆశీస్సులతో

నామినేషన్.. భారీగా తరలివచ్చిన టీడీపీ శ్రేణులు

హనుమంతునిపాడు,

నవంబర్16, ప్రభాతవార్త

మండలంలోని హనుమంతాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరపున బుర్రి గురవయ్య నామినేషన్ దాఖలు చేశారు. ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో,మండల పార్టీ అధ్యక్షుడు,ఎంపీపీ అభ్యర్థి సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నామినేషన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీపీ అభ్యర్థి సానికొమ్ము తిరుపతిరెడ్డి, రజినితో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కేఎస్ఎస్ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బుర్రి గురవయ్యకు మద్దతు తెలిపారు.పార్టీ శ్రేణుల సమక్షంలో నామినేషన్ కార్యక్రమం సందడిగా సాగింది.

పుణ్య కార్యాలకు వెయ్యింతల ఫలితం.. శ్రీశైలంలో కోటి దీపోత్సవం..!

- ఈ నెల 20న మహా పుణ్యక్షేత్రంలో మహా ఆధ్యాత్మిక వేడుక

- భక్తులకు శ్రీశైల దేవస్థానం ఆహ్వానం...

- పాల్గొని సకల శుభాలు పొందాలని పిలుపు



పెద్దదోర్నాల, నవంబర్16, ప్రభాతవార్త

కార్తీక మాసం అంటేనే ఆధ్యాత్మికతకు, భక్తి భావానికి ప్రతీక. ఈ పవిత్ర మాసంలో చేసే పూజలు, దీపారాధనలు, దానధర్మాలకు విశేష పుణ్యఫలం లభిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ నేపథ్యంలో ఇల కైలాసంగా విరాజిల్లుతున్న మహా పుణ్యక్షేత్రం శ్రీశైలంలో ఈ నెల 20వ తేదీన కోటి దీపోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు శ్రీశైలం దేవస్థానం ఏర్పాట్లు చేస్తోంది.కార్తీక మాసోత్సవాల్లో భాగంగా నిర్వహించే ఈ కోటి దీపోత్సవం భక్తులకు కనులపండువగా ఆధ్యాత్మిక అనుభూతిని అందించనుంది. లక్షలాది దీపాల వెలుగులతో శ్రీశైల క్షేత్రం దేదీప్యమానంగా వెలిగిపోనుంది. దీపకాంతుల మధ్య స్వామి అమ్మవార్ల సన్నిధిలో జరిగే ఈ మహోత్సవం భక్తులలో భక్తి పారవశ్యాన్ని నింపనుంది.కార్తీక మాసంలో శివుని సన్నిధిలో దీపం వెలిగించడం అత్యంత పుణ్యప్రదమని పురాణాలు,ఆధ్యాత్మిక సంప్రదాయాలు పేర్కొంటున్నాయి. నిస్వార్థంగా చేసే పుణ్యకార్యాలకు వెయ్యింతల ఫలితం లభిస్తుందనే విశ్వాసంతో భక్తులు దీపారాధనలో పాల్గొంటారు.ఈ పవిత్ర కోటి దీపోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, జ్యోతిర్లింగ స్వరూపుడైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల కృపాకటాక్షాలు పొందాలని దేవస్థానం ఆహ్వానిస్తోంది. భక్తి, శ్రద్ధలతో దీపాలు వెలిగించి సకల శుభాలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు పొందాలని భక్తులు ఆకాంక్షిస్తున్నారు.

గ్రామాల్లోని ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన వ్యవసాయశాఖ అధికారి

యర్రగొండపాలెం, నవంబర్16, ప్రభాతవార్త

యర్రగొండపాలెం మండలం కొలుకుల గ్రామంలోని పలు ఎరువుల, మందుల దుకాణాలను సోమవారం మండల వ్యవసాయ అధికారి కే.నీరజ తనిఖీలు నిర్వహించారు యర్రగొండపాలెం మండలం,కొలుకుల గ్రామం లోని లక్ష్మీ తిరుపతమ్మ ట్రేడర్స్‌లో ఎరువులు మరియు పురుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి కే.నీరజ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్టాకు రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు పరిశీలించారు. ఎరువులు నిల్వలను ఉంచిన గదిని తనిఖీలు చేశారు. ఎరువుల నిలువలను ఈపోజ్ ఆన్లైన్ నిల్వలతో పోల్చి చూశారు. నిలువల వ్యత్యాసం స్పష్టంగా ఉండటంతో ఒక లక్ష డెబ్భై వేల నాలుగు వందల రూపాయల విలువ కలిగిన 3.9 మెట్రిక్ టన్నుల ఎరువులను సీజ్ చేసారు. దుకాణ దారుడిపై 6 ఏ కేసు నమోదు చేశారు. ఈసందర్భంగా వ్యవసాయశాఖ అధికారిని నీరజ మాట్లాడుతూ ఎరువులను విక్రయించే డీలర్లు ఎరువులను నిల్వఉంచి కృత్రిమ కొరతకు



పాల్పడిన అధిక ధరలకు అమ్మినా వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నందనవనం సర్పంచ్ అభ్యర్థిగా సూరిశెట్టి వరలక్ష్మీ నామినేషన్

- ప్రజల ఆశీస్సులు.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మద్దతు

హనుమంతునిపాడు,

నవంబర్16, ప్రభాతవార్త

నందనవనం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా సూరిశెట్టి వరలక్ష్మీ నామినేషన్ దాఖలు చేశారు. ప్రజల ఆశీస్సులు, సూరిశెట్టి నారాయణస్వామి అభిమానుల ఉత్సాహం మధ్య నామినేషన్ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మాజీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బ్రహ్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వరలక్ష్మీకి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఆమెకు అభినందనలు తెలిపారు.

నవోదయ మోడల్ పరీక్షలో ప్రతిభ చాటిన విద్యార్థులు

- ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓ 2 డేవిడ్

సీఎస్‌పురం, నవంబర్16, ప్రభాతవార్త

నవోదయ మోడల్ పరీక్షలలో మండలంలోని ఐదు మంది విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈనెల 29న నవోదయ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ఈ పరీక్షలలో పాల్గొనే విద్యార్థులకు సోమవారం సిఎస్పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి లో నవోదయ మోడల్ పరీక్ష నిర్వహించారు. మండలంలోని 40 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పరీక్షలో సి నాగులవరం పాఠశాల చెందిన వై అడ్మిన్, కృష్ణనాయుని పల్లి పాఠశాలకు చెందిన కె మణికంఠ, ఎస్‌కెపి రాబిల్, సీఎస్‌పురం మెయిన్ స్కూల్ కు చెందిన పి వర్షిణి, కోవిలంపాడు పాఠశాలకు చెందిన ఎం అభినయ్‌లు ప్రతిభ చాటి ఈనెల 20న మార్కాపురంలో జరిగే జిల్లాస్థాయి మోడల్ నవోదయ పరీక్షలకు ఎంపికయ్యారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ఎంఈఓ 2 బి డేవిడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షేక్ బాదుషా, ఎం ప్రసాద్, ఎస్‌కె రేష్మ, ఐ కొండయ్య, సిఆర్ఎంటి సతీష్ పాల్గొన్నారు.

పెద్దదోర్నాల చరిత్రలో నవంబర్ 20 చిరస్థాయిగా నిలుస్తుంది

- దోర్నాల మండల జడ్పిటిసిగా కందుల రామిరెడ్డి భారీ మెజార్టీతో గెలుపు

- మార్కాపురం తొలి జిల్లా పరిషత్ చైర్మన్ గా కందుల రామిరెడ్డి ప్రమాణ స్వీకారం

- తొలి జిల్లా పరిషత్ చైర్మన్ పీఠాన్ని మార్కాపురం ముద్దుబిడ్డకు అందిస్తున్న రాజకీయ ప్రస్థానం



పెద్ద దోర్నాల నవంబర్16, ప్రభాతవార్త

పెద్ద దోర్నాల మండల చరిత్రలో నవంబర్ 20వ తేదీ ఒక చారిత్రాత్మక ఘట్టముగా నిలువనుంది. రాజకీయ ప్రస్థానంలో పెద్ద దోర్నాల మండలానికి అరుదైన గౌరవం దక్కనుంది. మండల జడ్పిటిసి సభ్యుడిగా భారీ మెజార్టీ సాధించి చరిత్ర సృష్టించిన కందుల రామిరెడ్డి ఇప్పుడు నూతన మార్కాపురం జిల్లా తొలి జిల్లా పరిషత్ చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేయబోతుండటం మండల ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తుంది. ఇటీవల జరిగిన జడ్పిటిసి ఎన్నికల్లో కందుల రామిరెడ్డి తన సమీప అభ్యర్థిపై 16 వేల 101 ఓట్ల భారీ ఆధిక్యతతో విజయం సాధించి దోర్నాల మండల రాజకీయ చరిత్రలో తనదైన ముద్రవేశారు. ప్రజల ఆదరాభిమానాలు, పార్టీ శ్రేణులకు కృషి, నాయకుల సహకారంతో సాధించిన ఈ విజయం ఆయన రాజకీయ ప్రస్థానంలో కీలక మైలు రాయిగా నిలిచింది. ఇప్పుడు అదే ప్రజా ప్రతినిధి నూతనముగా ఏర్పాటు అయిన మార్కాపురం జిల్లా తొలి జిల్లా పరిషత్ చైర్మన్గా బాధ్యతలు చేపట్ట బోతుండడం విశేషం. ఒకవైపు దోర్నాలమండలానికి ప్రాతినిధ్య వహిస్తూ జడ్పిటిసిగా గెలుపొందడం,మరోవైపు నూతన జిల్లా పరిషత్తుకు తొలి చైర్మన్గా బాధ్యతలు స్వీకరించబోతుండడం దోర్నాల మండలానికి దక్కిన అరుదైన రాజకీయ గౌరవముగా భావిస్తున్నారు.

దోర్నాల నుంచి జిల్లా పీఠం వరకు..! :

ఒకప్పుడు నియోజకవర్గ స్థాయి రాజకీయ నాయకుడిగా ప్రజలకు చేరువైన కందుల రామిరెడ్డి ఇప్పుడు జిల్లాస్థాయి అత్యున్నత



స్థానమైన జిల్లా పరిషత్ చైర్మన్ పీఠాన్ని అధిరోహించబోతున్నారు. ఆయన ప్రమాణ స్వీకారం తో దోర్నాల మండలం పేరు మార్కాపురం జిల్లా రాజకీయ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించ బడనుంది. నవంబర్ 20న జరగనున్న ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం కేవలం ఒక నాయకుడి పదవి స్వీకారం మాత్రమే కాదు. దోర్నాల మండల రాజకీయ ప్రస్థానంలో ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలువనుంది. దోర్నాల ఓటర్లు ఇచ్చిన తీర్పు... జిల్లా పరిషత్ తొలి చైర్మన్ పీఠాన్ని అధిరోహించే స్థాయికి కందుల రామిరెడ్డిని చేర్చడం మండల ప్రజలకు గర్వకారణం.

భైరవకోనలో భక్తులు సందడి

- ఆలయాల వద్ద పూజలు చేస్తున్న భక్తులు





సీఎస్‌పురం, నవంబర్26, ప్రభాతవార్త

ప్రముఖ పర్యాటక శైవ క్షేత్రం భైరవకోనలో సోమవారం భక్తుల సందడి నెలకొంది. కార్తీక మాసం కోటి సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో భైరవకోనకు వచ్చి జలపాతం వద్ద స్నానమాచరించి శ్రీ భైరవేశ్వర స్వామి, శ్రీ త్రిముఖ దుర్గాదేవి అమ్మవారిని, శ్రీ నగరేశ్వర స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. మహిళా భక్తులు కార్తీక దీపాలు వెలిగించారు. ఆలయ చైర్మన్ ముప్పాళ్ళ శ్యాం సుందర్ రాజు, ఆలయ కార్య నిర్వహణ అధికారి వంశీకృష్ణ రెడ్డి లు భక్తులకు అన్ని ఏర్పాట్ల ను సమకూర్చారు.

అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

- సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం

- ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి



మార్కాపురం, నవంబర్ 16, ప్రభాతవార్త

మార్కాపురం పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం నిర్వహించిన అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని మార్కాపురం ఎమ్మెల్యేకందుల నారాయణరెడ్డి ప్రారంభించారు. అనంతరం అయ్యప్ప స్వాములతో కలిసి అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యప్రదమైన కార్యక్రమమని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతరంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు బీటీ నాయుడు, కాబోయే జడ్పీ చైర్మన్ కందుల రామిరెడ్డి, మార్కాపురం మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ మల్లికార్జున్, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

సర్పంచ్ పీఠమే లక్ష్యంగా.. గంటా అంజమ్మ నామినేషన్..!

- ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర ఆశీస్సులతో ఎన్నికల బరిలోకి

హనుమంతునిపాడు, నవంబర్16, ప్రభాతవార్త

మండల కేంద్రమైన హనుమంతునిపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరపున గంటా అంజమ్మ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో, మండల టీడీపీ సీనియర్ నాయకుడు గంటా శ్రీనివాసరెడ్డి సతీమణి అంజమ్మ ఎన్నికల బరిలో నిలిచారు. ఆమె నామినేషన్ కార్యక్రమంలో జడ్పీటీసీ దంపతులు మురహరి ప్రేమలత, నరసయ్యతో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరెడ్డి, అంజమ్మ మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే తమ విజయానికి బాటలు వేస్తాయని ధీమా వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి సర్పంచ్‌గా గెలిపిస్తే పంచాయతీలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు నిస్వార్థంగా సేవలందించి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అంజమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు, గాయం కృష్ణారెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దోర్నాలలో విజయవంతంగా నవోదయ మోడల్ టెస్ట్

- జిల్లా స్థాయికి ఎంపికైన ఉత్తమ విద్యార్థులు



పెద్ద దోర్నాల, నవంబర్16, ప్రభాతవార్త

విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసి, నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షపై అవగాహన కల్పించే లక్ష్యంతో దోర్నాల మండల స్థాయిలో నిర్వహించిన నవోదయ మోడల్ టెస్ట్ విజయవంతంగా ముగిసింది.ఎంఈఓలు బి.మస్తాన్ నాయక్1, పి.మెహంత్ నాయక్ 2ఆధ్వర్యంలో ఈ పరీక్షను పకడ్బందీగా నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 70 మంది విద్యార్థులు ఉత్సాహంగా పరీక్షకు హాజరై తమ ప్రతిభను చాటుకున్నారు.విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించడంతో పాటు నవోదయ ప్రవేశ పరీక్షలో విజయం సాధించేందుకు ఈ మోడల్ టెస్ట్ ఎంతగానో దోహదపడుతుందని విద్యాశాఖ అధికారులు తెలిపారు.మండల స్థాయి పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పరీక్షకు ఎంపిక చేశారు. కె.కుశాల్ రెడ్డి రామచంద్ర కోట మెయిన్, డి లోషిత చింతల అగ్రహారం, సిహెచ్ సంతోష్, డి.మీనాక్షి బాయ్ బోడే నాయక్ తండ ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయిలోనూ మంచి ఫలితాలు సాధించి నవోదయ విద్యాలయంలో ప్రవేశం పొందాలని ఎంఈఓలు ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించిన ఉపాధ్యాయులను,సహకరించిన పాఠశాలల సిబ్బందిని ఎంఈఓలు బి మస్తాన్‌నాయక్, పి.మెహంతా నాయక్‌లు అభినందించారు.

బకాయి వేతనాలు చెల్లించాలని 'కలెక్టరమ్మ' చెప్పిన కనికరించలేదంటు

మండల పరిషత్ కార్యాలయం ముందు బైఠాయించిన పారిశుధ్య కార్మికులు



యర్రగొండపాలెం, నవంబర్16, ప్రభాతవార్త

18 నెలల వేతన బకాయిలు తక్షణమే చెల్లించాలని యర్రగొండపాలెం పంచాయతీ పారిశుధ్యకార్మికులు వారం పది రోజులుగా వివిధరకాల పద్ధతులలో నిరసనలు తెలుపుతున్న విషయం తెలిసిందే. ఈవిషయం జిల్లా కలెక్టరు దృష్టికి పోవడం. కలెక్టరు కార్మికుల జీతాలను తక్షణమే చెల్లించాలని అధికారులకు అదేశాలు ఇచ్చినప్పటికి ఇక్కడి అధికారులు చెల్లించడంలేదని పారిశుధ్యకార్మికులు మళ్ళీ సోమవారం రోడ్డెక్కారు మండల పరిషత్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసనకు దిగారు. నెలల తరబడి జీతాలు అందకపోవడంతో కుటుంబ పోషణ భారమై పోయిందని కార్మికులు వాపోయారు. యర్రగొండపాలెం పట్టణంలోని మండలపరిషత్ కార్యాలయం వద్ద పంచాయితీ స్పెషల్ అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బండారు శ్రీనివాసులు కలిసి కలెక్టరు అదేశాలు పాటించాలని వేడుకున్నారు. పంచాయితీ కార్యదర్శితో కలిసిన యంపిడీవో రెండు నెలల జీతాలను త్వరలో అందిస్తామని తెలిపారు. దాంతో ససేమీరా అన్న కార్మికులు మా మొత్తం 18నెలల వేతనాలు చెల్లించాలంటూ మండలపరిషత్ కార్యలయాన్ని ముట్టడించారు. బకాయి వేతనాలు పూర్తిస్థాయిలో చెల్లించిన మీదటనే పట్టణంలో పారిశుధ్యపనులు చేపడతామంటూ నినదించారు.కార్యదర్శి మారినప్పుడల్లా పంచాయతీ నిధుల గోల్ మాల్ జరిగిందనే వార్తలు గుప్పుమన్న ఏ కార్యాదర్శి కూడా కార్మికుల వేతనాలను చెల్లించే విషయంలో శ్రద్ధ చూపడం లేదని వాపోయారు. గతంలో కూడా ఒక కార్యదర్శి సంవత్సరకాలం వేతనాలను చెల్లించలేదని, కార్మికుల వేతలను సైతం దోచేస్తుంటే ఏరకంగా పారిశుధ్యపనులు చెయలని నిలదీశారు. ఇంత అవినీతికి పాల్పడుతున్న కార్యదర్శులు కార్మికుల వేతనాలను చెల్లించే విషయంలో ఆలోచన చేయక పోవడం హేయమన్నారు. సాక్షత్తు కలెక్టరు చెప్పినప్పటికి వేతనాలు చెల్లించక పోవడం పై కార్మికులు మండిపడుతున్నారు.

ong-8_ong-8.qxd 11/16/2026 11:41 PM Page 1

రేపటి నుంచి పంచాయతీ సర్పంచ్‌ల,వార్డు సభ్యుల అభ్యర్థుల నామినేషన్లు స్వీకరణ

- ఏఆర్ఓఎన్‌వీఎల్ హనుమంతరావు

కొరిసపాడు, నవంబరు 16, ప్రభాతవార్త



మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ పదవులకు పోటీ చేయు అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరిస్తామని ఏ ఆర్ ఓ. ఎన్ వి ఎల్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. బుధవారం ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్ లు స్వీకరిస్తారన్నారు. 20వ తారీకు శుక్రవారం సాయంత్రం ఐదు గంటల కు నామినేషన్ల గడువు ముగుస్తుందన్నారు. 21 శనివారం నామినేషన్ల పరిశీలన జరుగుతుందన్నారు. తిరస్కరించబడిన నామినేషన్లను అభ్యర్థులు 22 ఆదివారం సాయంత్రం వరకు అప్పిలేట్ అధికారి అయిన అద్దంకి ఆర్డిఓ కు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వాటిపై 23 సోమవారం అప్పిలేట్ అధికారి తిరస్కరణ నామినేషన్ల ను పరిష్కరిస్తారన్నారు. 24 మంగళవారం సాయంత్రం మూడు గంటలలోగా అభ్యర్థిత్వాల ఉపసంహరణ అనంతరం అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ జరుగుతుందన్నారు. ఎలక్షన్లు పోలింగ్ 29 ఆదివారం ఉదయం7గంటల నుండి సాయంత్రం1గంట వరకు జరుగుతుంద న్నారు. సాయంత్రం 2గంటల నుండి ఓట్ల లెక్కింపు మొదలుపెట్టి లెక్కింపు పూర్తయిన వెంటనే ఫలితాలను ప్రకటిస్తామన్నారు. మండలంలో తిమ్మన పాలెం గ్రామం పంచాయతీ కార్యాలయం లోని అధికారులకు తమ్మవరం ,తిమ్మన పాలెం ఎర్రబాలెం, అనమనమూరు గ్రామాల నుంచి పోటీ చేయు అభ్యర్థులు తమ నామినేషన్లను దరఖాస్తు చేయాలన్నారు. రావినూతల గ్రామపంచాయతీ కార్యాల యంలో బొల్లవరప్పాడు,దైవాల రావూరు, రావినూతల గ్రామాల అభ్యర్థులు తమ నామినేషన్లను దరఖాస్తు చేసుకోవాలన్నారు. కొరిసపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో కొరిసపాడు, కుర్రవాని పాలెం, పి.గుడిపాడు బొడ్డువానిపాలెం అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసుకోవాలని,మేదరమెట్ల అభ్యర్థులు మేదరమెట్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో తమ నామినేషన్లను దరఖాస్తు చేసుకోవాలన్నారు. పమిడిపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పమిడిపాడు, ప్రాసంగులపాడు, రాచపూడి గ్రామాల అభ్యర్థులు తమ నామినేషన్లను దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.

గిరిబాబు చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎంఎల్ఎ గరటయ్య

కొరిసపాడు, నవంబరు 16, ప్రభాతవార్త :



అద్దంకి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బాచినచెంచు గరటయ్య సోమవారం రావినూతలలో దివంగత సినీ నటుడు గిరిబాబు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం గిరిబాబు తనయుడు సినీ నటుడు రఘుబాబును కలిసి గిరిబాబుతో తనకున్న చిరకాల సాన్నిహిత్యాన్ని , అనుబంధం గురించి నెమరు వేసుకున్నారు. గిరిబాబు సినీ పయనం గురించి,స్వగ్రామం పై ఉన్న మమకారం గురించి కూడా చర్చించారు. ఈ పరామర్శ లో గరటయ్యతోపాటు టిడిపి నాయకులు సాదినేని మస్తానరావు, ఒంగోలుకు చెందిన ప్రముఖ బిల్డర్ యర్రా వెంకటేశ్వరరావు లతోపాటు పలువురు గరటయ్య అభిమానులు,గిరిబాబు అభిమానులు పాల్గొన్నారు.

నూతన వస్త్ర బహుకరణ వేడుకలలో చింతలపూడి

అద్దంకి, నవంబరు 16, ప్రభాతవార్త



వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మనుమడి నూతన వస్త్ర బహుకరణ వేడుకలు నరసరావుపేట పట్టణంలోని ఫంక్షన్‌హాలులో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పాల్గొన్ని బ్రహ్మనాయుడు మనుమడను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

గిరిబాబు మృతి పట్ల వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

- రఘుబాబును ఫోన్‌లో పరామర్శించిన వైఎస్సార్‌సీపీ అధినేత

- వివరాలు వెల్లడించిన డాక్టర్ అశోక్ కుమార్

అద్దంకి, నవంబరు 16, ప్రభాతవార్త



ప్రముఖ సీనియర్ సినీ నటుడు, దర్శకుడు, నిర్మాత, అద్దంకి ప్రాంతానికి చెందిన గిరిబాబు మరణవార్త పట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని అద్దంకి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ అశోక్ కుమార్ చింతలపూడి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గిరిబాబు తనయుడు, ప్రముఖ నటుడు రఘుబాబుకు వైఎస్ జగన్ వ్యక్తిగతంగా ఫోన్ చేసి పరామర్శించారని ఆయన పేర్కొన్నారు. గిరిబాబు మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలుపుతూ, కుటుంబ సభ్యులకు తన సానుభూతిని, ధైర్యాన్ని అందించారని డాక్టర్ అశోక్ కుమార్ వివరించారు. సుమారు 500లకు పైగా చిత్రాల్లో విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, హాస్య నటుడిగా, దర్శక నిర్మాతగా గిరిబాబు తెలుగు చిత్రసీమకు చేసిన సేవలు చిరస్మరణీయమని వైఎస్ జగన్ గుర్తుచేసుకున్నట్లు తెలిపారు. అద్దంకి ప్రాంతం నుంచి వెళ్లి సినీ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గిరిబాబు మృతి పరిశ్రమకు, ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించినట్లు డాక్టర్ అశోక్ కుమార్ చింతలపూడి వెల్లడించారు.

మూడవరోజున గ్రంథాలయ వారోత్సవాలు

అద్దంకి, నవంబరు 16, ప్రభాతవార్త



గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం శాఖ గ్రంథాలయం అద్దంకిలో మూడవరోజు భారతదేశ చరిత్రలో గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులకు నివాళులర్పించారు. ఎస్సార్ రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల సర్వోత్తమరావుల చిత్రపటాలకు పూలమాలతో నివాళులు అర్పించినారు. గ్రంథాలయ వారోత్సవాల ప్రోగ్రాం ఆర్గనైజర్ మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ విలువలు గల సమాజం విద్య ద్వారానే సాధ్యమవుతుందని, మన బిడ్డలు లక్ష్యం చేరు కోవాలన్నా, పిల్లలు తల్లిదండ్రులను గౌరవంగా చూసుకోవాలన్న, సమాజంలో బాధ్యత గల పౌరులుగా ఎదగాలన్న, సమాజంలోని రుగ్మతలను పారద్రోలాలన్నా పుస్తక పఠనంతో కూడిన చైతన్యమే ఏకైక మార్గమని త్రిమూర్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రెరియన్ సిహెచ్ వి ఎల్ వసుంధర దేవి,దివాకర్ దత్తు, డాక్టర్ యు దేవపాలన, జ్యోతి చంద్రమౌళి,సిహెచ్ సుగుణ రావు, రవీంద్ర భారతి స్కూల్ హెచ్ ఎం ఎల్ వి మోహన్ రావు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల హక్కులు, బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం

అద్దంకి, నవంబరు 16, ప్రభాతవార్త



కొరిశపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అద్దంకి మండలం కలవకూరు సెక్టార్ పరిధిలో గల చక్రాయపాలెం హై స్కూల్‌లో బాల్య వివాహ రహిత ప్రకాశం, బాలల హక్కుల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొరిశపాడు ఐసిడిఎస్ కలవకూరు సెక్టార్ సూపర్‌వైజర్ మాట్లాడుతూ18 సంవత్సరాలలోపు ఆడపిల్లలు వివాహం చేసుకోకూడదు మగ పిల్లలు 21 సంవత్సరం నిండే వరకు వివాహం చేయకూడదు అని బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి వివరించారు. విద్య యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ కె. ప్రమీల, అంగన్వాడీ కార్యకర్తలు అచ్చమ్మ, అంగన్వాడి హెల్పర్ మాధవి, హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయినీలు కిశోరి బాలికలు, బాలురూ పాల్గొన్నారు.

చంద్రన్న పచ్చదనం కార్యక్రమం

ముండ్లమూరు, నవంబర్ 16, ప్రభాతవార్త



ముండ్లమూరు మండలం కెల్లంపల్లి పంచాయతీ లోని బసాపురంలో టీడీపీ ప్రకాశం మాజీ లీగల్ సెల్ అధ్యక్షులు పరిటాల సురేష్ మొక్కలు పంపిణి చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు, పుట్టినప్పుడు నుండి చనిపోయే వరకు మొక్కలు ఎంతో అవసరం అని, మొక్కలు వలన పర్యావరణ సమతుల్యత కాపాడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం గురవయ్య, సండాది సుబ్బారావు, ముసలయ్య నాయకలు పాల్గొన్నారు.

ప్రజలకు భారం తగ్గించడానికి ధరణి బియ్యం

చీమకుర్తి(ప్రభాతవార్త) నవంబర్ 16,





బహిరంగ మార్కెట్లో బియ్యం ధరలను అదుపు చేయటానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయకుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ద్వారా ధరణి అనే పేరుతో నాణ్యమైన బియ్యం సగం ధరకు సరఫరా చేయడానికి వారు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా చీమకుర్తి విశాల సహకార సంఘం వద్ద ఏర్పాటుచేసిన ధరణి బియ్యం విక్రయ కేంద్రంను శాసనసభ్యులు విజయకుమార్ సోమవారం ప్రారంభించారు. సొసైటీ చైర్మన్ పూనాటి వెంకట్రావు కార్యక్రమాలకు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా సంతనూతలపాడు శాసన సభ్యులు బిఎన్ విజయ్ కుమార్ గారు పాల్గొని బియ్యం పంపిణీ చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఈ బియ్యం ఎంతగానో ఉపయోగపడుతుందని, బహిరంగ మార్కెట్లో బియ్యం ధరలు కూడా దిగి వస్తాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ రామంజి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ శిద్దా సుధాకర్, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య, కార్యదర్శి అవనిగడ్డ శేషయ్య, క్లస్టర్ ఇంచార్జ్ కాట్రగడ్డ రమణయ్య, యూనిట్ ఇంచార్జ్, కౌన్సిలర్ యడ్లపల్లి రామబ్రహ్మం, రావిపాటి శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్ మద్ది వెంకట్రావు, సొసైటీ డైరెక్టర్లు యానం వెంకటేశ్వర్లు, బ్రహ్మా రెడ్డి, జనసేన పార్టీ మాజీ అధ్యక్షులు, కౌన్సిలర్ తాతినేని శ్రీరాం, కౌన్సిలర్లు గొల్లపూడి నాగేశ్వరావు,ముత్యాల సురేష్, నాయకులు ఆరుద్ర రామారావు, దాసరి సురేష్, కాటేపల్లి యలమంద, మందాటి చిరంజీవి, సునీల్ రెడ్డి, పరాల బాల, కట్టా రమణయ్య, సూరంపల్లి రవి, మురళి, పులిపాటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నవోదయ మోడల్ ఎంట్రన్స్ పరీక్షలకు 54 మంది హాజరు

- ఎంఈఓ 1 ఎస్.కె కాలేషా, ఎంఈఓ2 గోగుల వీరాంజనేయులు

జె. పంగులూరు, నవంబర్ 16, ప్రభాతవార్త



ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థిని, విద్యార్థులు పోటీ పరీక్షలకు తెలపడేలా మనోధైర్యాన్ని నింపి శిక్షణ అందిసస్తూ వారి ప్రతి విజయాలకి పొంగిపోయేది గురువులే నాని ఎంఈఓలు అన్నారు. మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఎంఈఓ 1 ఎస్.కె కాలేషా, ఎంఈఓ2 గోగుల వీరాంజనేయులు పర్యవేక్షణలో నవోదయ మోడల్ ఎంట్రన్స్ ఎగ్జామ్స్‌లను అన్ని ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి చదువుచున్న విద్యార్థిని, విద్యార్థు లకు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పరీక్షలు జిల్లా నోడల్ ఆఫీసర్ ఏడి సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందని, మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని 5వ తరగతి చదువుకొంటు న్న54 మంది విద్యార్థిని, విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొన్నరన్నరు. వారి అధ్యాపకులు బోధించిన పాఠ్యాంశా అంశాలలోని ప్రశ్నలకు తగు రీతిలో సమాధానాలు వ్రాసి ఉత్తీర్ణత స సాధించేలా పోటీ పరీక్షలు రాశారన్నారు. ఈ పరీ క్షపర్యవేక్ష కులుగా ఎస్.కె.రహంతుల్లా, ఎ. శ్రీధర్ బాబు వ్యవ హరించారన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో మొదటి 6 స్థానాలను గరిగలజోయా76.25, ఎంపీపీ ఎస్ చందలూరు, నాగండ్ల రూప 68.75, ఎంపీపీఎస్ రాంకూరు,చింతల మేఘన 68.75, ఎంపీపీఎస్ బైటమంజులూరు, ఉదయగిరిఎల్. వి.రితికిష్ 63.75, ఎంపీపీ ఎస్ చందలూరు, చింతల కృప వర్షిత్ 62.5, ఎంపీపీ ఎస్ ముప్పవరం, కవల మన్విత 62.5, ఎంపీయూపీఎస్ కొప్పరపాడు విద్యార్థిని, విద్యార్థులు కైవసం చేసుకున్నారు. పై విద్యార్థులు తేది 21.11.2026 న జరుగు జిల్లా స్థాయి మోడల్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ ఒంగోలులో పాల్గొంటారు. కార్యక్రమంలో అన్నిపాఠశాలల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైన వేటపాలెం జెడ్పి హైస్కూల్ విద్యార్థినీలు

వేటపాలెం, నవంబర్ 16, ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి యోగా పోటీలకు వేటపాలెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినీలు నలుగురు ఎంపికైనట్లు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఉమ్మిటి. వేణుగోపాలరావు తెలియజేశారు. ఒంగోలులోని నెక్స్ట్‌జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఆదివారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్19 యోగా సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సెలక్షన్స్ లో వేటపాలెం జడ్పీ హైస్కూల్ విద్యార్థినీలు కాగిత. కావ్య, షేక్. సమీరా బేగం, రామిశెట్టి. లావణ్య, షేక్. ఆసిఫా అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. వీరు శ్రీకాకుళంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు జె. దేవబిక్షం, జె. శ్రావణి, ఉపా ధ్యాయ బృందం, విద్యార్థులు వీరికి అభినందనలు తెలియజేసి, రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా మంచి ప్రతిభ చూపి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

మహిళల వాలీబాల్‌లో సెయింట్ ఆన్స్ జట్టు విజేత

వేటపాలెం, నవంబర్ 16, ప్రభాతవార్త



మహిళల వాలీబాల్ పోటీల్లో వేటపాలెం సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. నరసరావుపేటలోని తిరుమల ఇంజినీరింగ్ కళాశాలలో జేఎన్‌టీయూ కాకినాడ ఆధ్వర్యంలో నిర్వహించిన సెంట్రల్ జోన్ మహిళల వాలీబాల్ పోటీల్లో సెయింట్ ఆన్స్ జట్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ పోటీల్లో సుమారు 30 కళాశాలలకు చెందిన జట్లు పాల్గొనగా, హోరాహోరీగా సాగిన ఫైనల్ పోటీలో భీమవరంలోని విష్ణు మహిళా ఇంజినీరింగ్ కళాశాల జట్టును ఓడించి సెయింట్ ఆన్స్ జట్టు విజేతగా నిలిచింది. కళాశాలకు చెందిన కె. అనిత, సీహెచ్. అనూష, వి. హారిక, వై. భూమిక, కె. పూజిత, పి. నిషిత, కె. ఉమామ హేశ్వరి జట్టు సభ్యులుగా పాల్గొని విజయాన్ని సాధించారు. కాగా, పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచిన కె. అనిత, వి. హారికలు త్వరలో నిర్వహించనున్న అంతర విశ్వవిద్యాలయ మహిళల వాలీబాల్ పోటీల్లో జేఎన్‌టీయూ కాకినాడ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించేందుకు ఎంపికయ్యారు. ఈ విజయంపై కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్. లక్ష్మణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగదీష్ బాబు హర్షం వ్యక్తం చేశారు. విజేతలైన విద్యార్థినులను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వివిధ విభాగాల అధిపతులు, వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు, కళాశాల మేనేజర్ ఆర్.వి. రమణమూర్తి, వనమా దొర నాగ సాయినాథ్, డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్), అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని వాలీబాల్ జట్టు సభ్యులను అభినందించారు.

శివాలయాలలో ప్రత్యేక పూజలు

ఉలవపాడు, నవంబర్ 16, ప్రభాతవార్త



కోటి సోమవారాన్ని పురస్కరించుకొని మండలం లోని శివాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు, దీపాలు వెలిగించారు. ఉలవపాడు లోని నీలకంఠేశ్వర స్వామి ఆలయం, మన్నేటికోట అమరలింగేశ్వర స్వామి ఆలయం, కరేడు కాళహస్తీశ్వర స్వామి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక దీపాలు వెలిగించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

సామాజిక పింఛను బకాయి చెల్లించండి

- 3నెలలు పంపిణీ నిబంధన ఎత్తివేయాలి

కందుకూరు, నవంబరు 11, ప్రభాతవార్త



పకాశం జిల్లాలో వృద్ధాప్యం,వితంతు, వికలాంగులపింఛన్లుతోపాటు వివిద సామాజిక పింఛను సొమ్మును గత సెప్టెంబరు,అక్టోబరు, నవంబరు నెలలో నెలకొన్న మురసా తుపాను,స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా సకాలంలో పలువురు లబ్దిదారులుకు అందలేదు. అయితే వరుసగా 3నెలలుపాటు పింఛను తీసుకోకపోతే శాశ్వత వలసలుగా పరిగణించి సదరు పింఛను నిలుపుదల చేయాలని గతంలో ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేశారు.అయితే ప్రభుత్వ నిర్ణయాల వలనే సకాలంలో పంపిణీ చేయనందున శాశ్వతవలసలుగా పరిగణించవద్దని కలేషా ప్రకాశం జిల్లా కలెక్టర్‌కి విజ్ఞప్తిచేశారు.ఈ నేపద్యంలో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకున్నట్లు కలేషా తెలిపారు.ఈ మేరకు పూర్వపరాలు విచారించిన అనంతరం కలెక్టర్ సదరు 3నెలలు పింఛను సొమ్మును డిశంబరులో చెల్లించాల్సిందిగా ఆర్‌సి.నం.1.01.ఎన్టీఆర్‌భరోసా/ పంపిణీ/2026,తేది 13.11.2026 ద్వారా ప్రభుత్వానికి తెలియచేసినట్లు కలేషా వివరించారు.ఇందుకు కలెక్టర్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

3నెలలు నిబంధనలు ఎత్తివేయాలి:

ప్రకృతివైపరీత్యాల వలన సకాలంలో అందని సామాజిక పింఛను సొమ్మును వెంటనే లబ్దిదారులకు అందించాలని దివ్యాంగుల రాష్ట్రసమితి అధ్యక్షుడు షేక్ కలేషా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నారు.వరుసగా 3నెలలు పింఛను తీసుకోకపోతే శాశ్వతవలసలుగా పరిగణించి సదరు పింఛను రద్దుచేయాలన్న నిబంధనలు ఎత్తివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వ సామాజిక భద్రతలో బాగంగా వయోవృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, కళాకారులకు, అనారోగులకు నెలవారీ పింఛను పంపిణీచేస్తుంది.అయితే వరుసగా 3నెలలు పంపిణీ కాకపోతే సదరు లబ్దిదారుడు శాశ్వత వలసలుగా పరిగణించి నిలుపుదల చేయాలన్న నిబందనలు ఉన్నాయి. వీటి వలన లబ్దిదారులకు తీవ్ర కష్టనష్టాలు అసౌకర్యం కలుగుతుందని కలేషా వివరించారు.కావున ఈ నిబందనలు రద్దుచేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

టీఆర్ఆర్‌లో డ్రగ్స్‌పై అవగాహన

కందుకూరు, నవంబరు 16, ప్రభాతవార్త



డ్రగ్స్ వినియోగంవలన జీవితంలో పలు దుష్ప్ర బావాలు కలుగుతాయని ఈగల్ టీం అధికారులు వివరించారు. ఇందుకు దూరంగా ఉండాలని సూచించారు. సోమవారం టీఆర్ఆర్ కాలేజిలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గుంటూరుకు చెందిన ఈగల్ టీం అధికారులు శ్యామ్ ప్రసాద్, మునాఫ్, లక్ష్మణ్ మరియు అరుణలు హాజరయ్యారు. గంజాయి,హైరాయిన్,కొకైన్,సింథటిక్ డ్రగ్స్,వేపింగ్,గుట్కా వంటి మాదకద్రవ్యాల వల్ల మెదడు, గుండె,కాలేయం, ఊపిరితిత్తులు దెబ్బతినడం,జ్ఞాపకశక్తి తగ్గడం,చదువుపై శ్రద్ధ కోల్పోవడం,మానసిక రుగ్మతలు ఏర్పడతయన్నారు. డ్రగ్స్‌కు బానిసైతే మంచిచెడులపై విచక్షణ కోల్పోతారన్నారు.ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నట్లు తెలిస్తే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు లేదా 112 కు సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో 175 మంది విద్యార్థులు పాల్గొని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఈగల్ క్లబ్ కోఆర్డినేటర్లు, కరుణ రత్నకుమార్, ఎస్.డి.ఖాదర్ బాషా, అధ్యాపకులు డా.రాజగోపాల్, డా.తిరుపతిస్వామి, డా.మల్లేశ్వరి, గౌరి శంకర్ కుమార్, మోషే, జీవన్, హరీష్ మరియు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

10కుటుంబాలు తెదేపాలో చేరిక

కందుకూరు నవంబరు 16 ప్రభాతవార్త



కందుకూరు పట్టణంలోని 40వార్డులో 10కుటుంబాలు తెదేపాలో చేరారు.పిల్లి నారాయణ, శ్రీనివాస్,ప్రసాదు, వీరాఆదిలక్ష్మి తదితరులను స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వీరిని తెదేపా కండువాలతో స్వాగతించారు.వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ముప్పువరపు వేణు, విద్యాశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబుల ఆధ్వర్యంలో వీరంతా పార్టీలో చేరెందుకు కృషిచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మాదాల నరసింగరావు,వీరా వెంకట్రావు,ముప్పవరపు కృష్ణారావు తదితరులు ఉన్నారు.

షాలోమినిస్ట్రీస్ సొసైటీ ఆధ్వర్యంలో సమగ్రశిక్ష సీజనల్ హాస్టల్ ప్రారంభం

కొమరోలు, నవంబర్ 16, ప్రభాతవార్త



కొమరోలు మండలం సమగ్ర శిక్ష ఏర్పాటు చేసిన సీజనల్ హాస్టల్‌ను షాలోమినిస్ట్రీస్ సొసైటీ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖాధికారి కావడి వెంకటేశ్వర్లు మండల విద్యాశాఖ అధికారి 2 శ్రీనివాసులురెడ్డిలు సోమవారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 కావడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సీజనల్ హాస్టల్‌లు వలస వెళ్లిన వారి పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న వరప్రసాదిని అన్నారు. షాలోమినిస్ట్రీస్ సొసైటీ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు ఉదయం టిఫిన్ సాయంత్రం ట్యూషన్‌లతో పాటు రాత్రి భోజనం అందిస్తారని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి 2 శ్రీనివాసులు రెడ్డిలు మాట్లాడుతూ వలసలు అధికంగా ఉన్న గ్రామంలోని తల్లిదండ్రులకు సీజనల్ హాస్టల్స్ గురించి తెలియజేయాల్సిన బాధ్యత పాఠశాల ఉపాధ్యాయులపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యురాలు జయప్రద మాట్లాడుతూ ఉదయం 7 గంటల 30 నిమిషాలకు సాయంత్రం వేళలో అందరూ ట్యూషన్ తో పాటు భోజనం చేసే పిల్లలకు ఇళ్లకు వెళ్లాలని తెలియజేశారు. షాలో మినిస్ట్రీస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ బిజ్జం చిన్న నరసయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మెనూ ఆధారంగా క్వాలిటీ భోజనాన్ని మరియు సాయంత్రం వేళలో ట్యూషన్ నీతి కథలు ప్రత్యేకంగా ఇంగ్లీషులో బోధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సామా జిక కార్యకర్త విజయం చిన్న నరసింహులు అంగన్వాడీ టీచర్ దీవనమ్మ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా మెయిన్‌రోడ్డులో అంక్షలు అమలు

కొమరోలు,నవంబర్16, ప్రభాతవార్త



మండల కేంద్రమై కొమరోలు గ్రామ సచివాలయంలో ఈ నెల 18 నుండి 20వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ జరుగుతున్న కారణంగా పలు అంక్షలు అమలు చేస్తున్నట్లు గిద్దలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకోటయ్య సోమవారం తెలిపారు. కొమరోలు ఆంజనేయ స్వామి గుడి నుండి స్టేట్ బ్యాంక్ వెళ్లే వీధి వరకు మూడు రోజులు రోడ్డుకి ఇరువైపులా ఉన్న అన్ని దుకాణాలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మూసి ఉంచాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకోటయ్య తెలిపారు. యస్ఐ నాగేంద్రరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బదిరుల పాఠశాలకు నిత్యావసరాల పంపిణీ

అద్దంకి, నవంబరు 16, ప్రభాతవార్త



రోటరీ క్లబ్ ఆఫ్ సింగర కొండ అద్దంకి ఆధ్వర్యంలో సింగరకొండ రోడ్ లోని చైతన్య బదిరుల పాఠశాలకు రొటేరియన్ గాడేపల్లి దివాకర దత్తు స

10 (2):10 (2).qxd 11/16/2026 11:42 PM Page 1

ఆంధ్రప్రదేశ్‌లో 'కొత్త కాంగ్రెస్' ఆవిర్భవిస్తుంది

- కాంగ్రెస్ పునర్జీవానికి చీరాల వేదికగా నిలిచింది

- ఏపీ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పీవీ మోహన్

చీరాల, నవంబర్16, ప్రభాతవార్త





స్థానిక సంస్థల ఎన్నికల్లో చీరాలలో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపిందని, ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పూర్వ వైభవానికి చీరాల వేదికగా నిలిచిందని ఏపీ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పీవీ మోహన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో త్వరలోనే 'కొత్త కాంగ్రెస్' ఆవిర్భవిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో చీరాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు సాధించిన విజయాన్ని అభినందించేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు పీవీ మోహన్ వేటపాలెం మండలం పందిళ్లపల్లిలోని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆమంచి కృష్ణమోహన్‌తో పాటు ఎన్నికల్లో విజయం సాధించిన 10 మంది కౌన్సిలర్లు, నలుగురు ఎంపీటీసీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా పీవీ మోహన్ మాట్లాడుతూ చీరాలలో కాంగ్రెస్ సాధించిన విజయం రాష్ట్రంలో పార్టీ పునర్వైభవానికి నాంది పలుకుతుందన్నారు. సరైన నాయకత్వం, కార్యకర్తల కృషి ఉంటే విజయాలు సాధ్యమని చీరాల ఫలితాలు నిరూపించాయన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పంచాయతీ ఎన్నికల అనంతరం చీరాల వేదికగా కాంగ్రెస్ విజయోత్సవ సభ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తామని వెల్లడించారు. ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రాణాళికాబద్ధంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ మాట్లాడుతూ చీరాల ప్రజలు అందించిన విజయాన్ని గర్వంగా కాకుండా గౌరవంగా, అంతకుమించి బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకానికి ప్రతిఫలంగా రెండింతల సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీటీసీ సభ్యులను ఆమంచి కృష్ణమోహన్ పీవీ మోహన్‌కు పేరుపేరునా పరిచయం చేశారు.ఈ కార్యక్రమంలో మేడిద దివ్య సుధాకర్, కౌన్సిలర్లు దాసరి శ్రీకాంత్, మేరుగ మేరీ రాణి, పోలుదాసు అంజిబాబు, గోలి మాధవి, షేక్ మాములా, రామిశెట్టి వెంకట్రావు, తుపాకుల రాఘవేంద్రరావు, ఇట్టా శ్రీలక్ష్మి, సల్లూరి రాజ్యం, పాపబత్తుల థామస్, ఎంపీటీసీ సభ్యులు గాదె సురేంద్రబాబు, ఉసా శివశంకర్, యర్ర శివశంకర్, కాటం లక్ష్మి, మసనం శ్రీనివాసరావుతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతలపాడు సర్పంచ్ బరిలో షేక్ రషీదా

పర్చూరు, నవంబర్16, ప్రభాతవార్త



పర్చూరు మండలం నూతలపాడు గ్రామంలో రెండో రోజు పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ జోరుగా సాగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అభ్యర్థినిగా షేక్ రషీదా నామినేషన్ దాఖలు చేశారు. అవసరమైన పత్రాలను సంబంధిత అధికారులకు సమర్పించి ఎన్నికల బరిలో నిలిచారు.ఈ సందర్భంగా షేక్ రషీదా మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనను సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు.గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు.గ్రామంలో మౌలిక వసతుల కల్పన, తాగునీరు, పారిశుధ్యం, రహదారుల అభివృద్ధితో పాటు ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తన లక్ష్యమని వెల్లడించారు.ఈ నామినేషన్ కార్యక్రమంలో ఎంపీటీసీ విన్నకోట సతీష్‌తో పాటు జనసేన పార్టీ సభ్యులు పాల్గొన్నారు. నామినేషన్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో గ్రామంలో ఎన్నికల సందడి నెలకొంది.

నాగులపాలెం సర్పంచ్ బరిలో కొల్లా రజిని

పర్చూరు, నవంబర్16, ప్రభాతవార్త



పర్చూరు మండలం నాగులపాలెం గ్రామ సర్పంచ్ అభ్యర్థినిగా కొల్లా రజిని నామినేషన్ దాఖలు చేశారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో రోజు కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియలో భాగంగా ఆమె నామినేషన్ పత్రాలను సంబంధిత అధికారులకు సమర్పించారు.ఈ సందర్భంగా కొల్లా రజిని మాట్లాడుతూ గ్రామ సర్పంచ్‌గా తనకు అవకాశం కల్పించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారంతో పాటు ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రజల ఆదరాభిమానాలతో ఎన్నికల బరిలో నిలుస్తున్నట్లు వెల్లడించారు.మరోవైపు నాగులపాలెం నామినేషన్ కేంద్రం వద్ద రెండో రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగింది. అభ్యర్థులు తమ అనుచరులతో కేంద్రాలకు చేరుకుని నామినేషన్లు దాఖలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

పర్చూరులో ఊపందుకున్న పంచాయతీ నామినేషన్లు

పర్చూరు, నవంబర్16, ప్రభాతవార్త



పర్చూరు మండలంలో పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ రెండో రోజు ఉత్సాహంగా సాగింది. సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు పోటీ చేయాలనుకునే ఆశావహులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేసేందుకు ముందుకు వచ్చారు. దీంతో మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది.ఉదయం నుంచే అభ్యర్థులు తమ అనుచరులు, మద్దతుదారులతో కలిసి నామినేషన్ కేంద్రాలకు చేరుకున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం అవసరమైన ధ్రువపత్రాలను సిద్ధం చేసుకుని అధికారులకు సమర్పించారు. నామినేషన్ దాఖలు చేసే సమయంలో అభ్యర్థుల్లో ఉత్సాహం కనిపించింది.గ్రామాల్లో ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు తమకు అనుకూలమైన అభ్యర్థులను బరిలో నిలిపేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మరోవైపు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయాలనుకునే వారు కూడా నామినేషన్లు వేసేందుకు ఆసక్తి చూపారు. దీంతో గ్రామాల్లో రాజకీయ చర్చలు ఊపందుకున్నాయి.నామినేషన్ కేంద్రాల వద్ద అధికారులు అభ్యర్థులకు అవసరమైన సూచనలు చేస్తూ ప్రక్రియ సజావుగా జరిగేలా తగిన ఏర్పాట్లు చేశారు. నామినేషన్ పత్రాల పరిశీలన,ధ్రువపత్రాల స్వీకరణలో నిబంధనలు పాటించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో కొనసాగించారు.

నిలిచిన సాగర్ నీటి సరఫరా తాగునీటి కష్టాలు

- కొనకనమిట్ల ఎస్సి కాలనీ వాసులకు తప్పని తిప్పలు

కొనకనమిట్ల, నవంబర్16, ప్రభాతవార్త

మండల కేంద్రం కొనకనమిట్ల ఎస్సీ కాలనీలలో ఐదు నెలల నుంచి సాగర్ నీటి సరఫరా నిలిచిపోయి తాగునీటికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. బ్యాంకు దగ్గర దెబ్బ తిన్న పైప్ లైన్ కు మరమ్మత్తులు చేయకపోవడంతో రెండు నెలలు దాటుతున్న ఇప్పటికీ కాలనీలకు సాగర్ నీటి సరఫరా జరగటం లేదు. దీంతో తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. నీటి సరఫరాలేకపోవడంతో బబుల్స్ నీరుదబ్బులు పెచ్చించి కొనుగోలు చేసుకుంటున్నామని చెబుతున్నారు. ఇతర అవసరాలకు వాడుకునేందుకు నీటిని కూడా దబ్బులు వెచ్చించి కొనుగోలు చేస్తున్నామని పలువురు కాలనీవాసులు వాపోతున్నారు.బ్యాంకు దగ్గర దెబ్బతిన్న పైప్ లైన్‌కు మరమ్మత్తులు చేపట్టేందుకు టీ దుకాణాన్ని తొలగించాల్సి ఉంది.ఎస్సీ కాలనీలకునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. పగిలిపోయిన కుళాయిలకు కొత్తగా కుళా యిలుఏర్పాటు చేశారు. ఇప్పటికీ నీటి సరఫరా చేయకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని కాలనీవాసులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జనసేన పైపులైనుకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టి సాగర్ నీటిని యధాతధంగా సరఫరా చేయాలని కోరుచున్నారు.

నవోదయ మెరిట్‌లో మండలం నుంచి ఐదుగురు విద్యార్థులు

నాగులుప్పలపాడు, నవంబర్16, ప్రభాతవార్త

నాగులుప్పలపాడు మండల స్థాయి నవోదయ మెరిట్ పరీక్షలో ఐదుగురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ పరీక్షను సోమవారం నాగులుప్పలపాడు మండల విద్యాశాఖ అధికారులు టి.రవి, ఈవీ రమణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఐ.అక్షయ్(ఎంపీపీఎస్ అమ్మనబ్రోలు), ఎన్.సన్నీ ఎంపీపీఎస్ అమ్మనబ్రోలు, పి.రవీంద్ర ఎంపీపీఎస్ మద్దిరాలపాడు, వై.ప్రసన్న ఎంపీపీఎస్ బి.నిడమానూరు, ఎం.నిఖిల్ ఎంపీపీఎస్ ఎన్‌జీపాడు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. జిల్లా స్థాయి మెరిట్ పరీక్ష ఈనెల 21న ఒంగోలులో జరుగుతుంది. ఈ సందర్భంగా జిల్లా స్థాయికి ఎంపికైన ఐదుగురు విద్యార్థులను, వారికి మార్గదర్శకత్వం వహించిన ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ అధికారులు అభినందించి, జిల్లా స్థాయి పరీక్షలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు.ఈ పరీక్ష విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రధానోపాధ్యాయురాలు కుమారికి, సహకరించిన ఉపాధ్యాయులందరికీ మండల విద్యాశాఖ అధికారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

బాస్కెట్ బాల్‌లో ప్రతిభ చూపిన పామూరు విద్యార్థులు



పామూరు, నవంబర్16, ప్రభాతవార్త

ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎస్‌జీఎఫ్ఐ 70వ బాస్కెట్ బాల్ అండర్ 14, అండర్ 17 బాల బాలికల సెలక్షన్స్ జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హైస్కూల్ కందుకూరు నందు నిర్వహించడం జరిగినది. ఎస్‌జీఎఫ్ఐ ప్రకాశం జిల్లా అండర్ 14 బాలబాలికల విభాగం నుండి సెయింట్ మార్థ్బ స్కూల్ పామూరు విద్యార్థులు ఝాన్సీ, అర్చన, దీక్షిత, 8వ తరగతి,వసీం 9వ తరగతి. ఈ విద్యార్థులు ప్రకాశం జిల్లా బాస్కెట్ బాల్ అండర్ 14 కు ఎంపిక కావటం జరిగినది.ఎస్‌జీఎఫ్ఐ ప్రకాశం జిల్లా అండర్ 17 బాల బాలికల విభాగం నుండి సెయింట్ మార్థ్బ స్కూల్ పామూరు, విద్యార్థులు ఎస్.కె అయేషా తస్లీమ్, దివ్య మహాలక్ష్మీ, నహీం 9వ తరగతి,నిహారిక 8వ తరగతి. ఈ విద్యార్థులుప్రకాశం జిల్లా బాస్కెట్ బాల్ అండర్ 17కు ఎంపిక కావడం జరిగింది. విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ ఎం.జయకుమార్ అభినందించారు

బొట్లగూడూరు సర్పంచ్ అభ్యర్థిగా గుంజి చందన నామినేషన్

- కూటమి బలపరిచిన అభ్యర్థి తరపున పత్రాల దాఖలు

- పాల్గొన్న టీడీపీ నాయకులు కోటపాటి జనార్ధనరావు

పామూరు, నవంబర్16, ప్రభాతవార్త



బొట్లగూడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి జరగనున్న ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఉత్సాహంగా సాగుతోంది. ఇందులో భాగంగా కూటమి పార్టీల బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా గుంజి చందన శివనారాయణ తన నామినేషన్ పత్రాలను అధికారికంగా దాఖలు చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రముఖ నాయకులు శ్రీ కోటపాటి జనార్ధనరావు ప్రత్యేకంగా పాల్గొన్నారు. వారి ఆధ్వర్యంలో అభ్యర్థి గుంజి చందన శివనారాయణ మరియు ఇతర నాయకులు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ.. బొట్లగూడూరు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే తమ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే కూటమి బలపరిచిన అభ్యర్థిని గ్రామ ప్రజలందరూ ఆశీర్వదించి, భారీ మెజారిటీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొని అభ్యర్థికి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.

అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేసిన

వైసిపి సర్పంచ్ అభ్యర్థి షేక్ చాంద్ భాష

పామూరు, నవంబర్16, ప్రభాతవార్త





ఈ నెల 26వ తేదీన జరగనున్న పామూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు కూటమి బలపరిచిన అభ్యర్థిగా షేక్ చాంద్ బాషా (బుజ్జి) సోమవారం నాడు అట్టహా సంఘం నామినేషన్ దాఖలు చేశారు. పోత్తులో భాగంగా ఉభయ కమ్యూనిస్టులతో కలిసి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి స్వర్ణ గ్రామపంచాయతీలో ఆర్ ఓ దగ్గర నామినేషన్ పత్రాలు అందించారు. స్థానిక పార్టీ కార్యాలయం నుండి కనుకూరు రోడ్డు నెల్లూరు రోడ్డు కనిగిరి మీదుగా పంచాయతీ కార్యాలయం చేరుకుని అభిమానులు కోలాహలం నడుమ బుజ్జి భాయ్ నామినేషన్ వేశారు సర్పంచి అభ్యర్థితో పాటు 18 వార్డులకు వైసీపీ సిపిఐ సిపిఎం నాయకులు తమ అభ్యర్థుల చేత నామినేషన్ దాఖలు చేయించారు. వైసిపి మండల పార్టీ అధ్యక్షులు దొంగ సార్ రెడ్డి జిల్లా ఉపాధ్యాయ విభాగం అధ్యక్షులు కల్లూరు రామిరెడ్డి. మండల వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు ఇరి కృష్ణారెడ్డి, నియోజకవర్గ మైనార్టీ నాయకులు షేక్ గయాజ్, సిపిఐ మండల కార్యదర్శి పాలపర్తి మస్తానావు, వజ్రాల సుబ్బారావు, రాగిపాటి సూరిబాబు, సిపిఎం మండల కార్యదర్శి దామరమడుగు ఖాదర్ బాషా, కొమ్మాలపాటి మాల్యాద్రి, సయ్యద్ రేష్మ తదితరులు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పామూరు సర్పంచ్ కూటమి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన షేక్ షంషూర్

పామూరు, నవంబర్16, ప్రభాతవార్త




కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి అండదండలు ఎంపీపీ పువ్వాడి వెంకటేశ్వర్లు ,కనిగిరి వైఎస్ఆర్ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, యువనేత మాజీ సర్పంచ్ యాదాల సాయికిరణ్, మండల పార్టీ అధ్యక్షులు బొల్లా నరసింహారావు చౌదరి, పట్టణ అధ్యక్ష ఉపాధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, ఇరి కోటిరెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ నబీ సాహెబ్ గారి గౌస్ బాషా, మండల ఉపాధ్యక్షులు ఆన్చూరి వెంకటరెడ్డి, బిజెపి నాయకులు కొండిశెట్టి రమణయ్య, జనసేన నాయకులు ఎలమందల రహిముల్లా బలపరిచిన అభ్యర్థిగా ముస్లిం మైనార్టీ నాయకుడు యువ పారిశ్రామికవేత్త షేక్ బాలేరంతుగారి శంషూర్ సోమవారం నాడు సాధారణంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ఒకటో ఎంపీటీసీ వరికూటి చిరంజీవి, పత్తు మస్తాన్, ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ కమిటీ చైర్మన్ నర్సింగు సాంబశివరావు, మాజీ ఎంపిటిసి డాక్టర్ నాయక్ రసూల్, డీవీ పాలెం షేక్ చిన్న హజరత్ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ వేయకపోయినా.. ప్రచారంలో తగ్గేదేలే..!

- సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించడంతో

చాప కింద నీరులా ఇంటింటి ప్రచారం చేస్తున్న ఇరకసాని దేవయ్య

పెద్ద దోర్నాల నవంబర్16, ప్రభాతవార్త



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పెద్ద దోర్నాలలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. సర్పంచి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ మద్దతుతో ఇరకసాని దేవయ్యను ప్రకటించడంతో ఆయన ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. అధికారికంగా నామినేషన్ దాఖలు చేయకముందే ప్రజల్లోకి వెళ్తూ ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు.ఆర్భాటాలకు దూరంగా, చాప కింద నీరులా గ్రామంలోని ప్రతి వీధిలో పర్యటిస్తూ ఓటర్లను కలుస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటూ, గ్రామాభివృద్ధికి తన ఆలోచనలను వివరిస్తూ మద్దతు కోరుతున్నారు. ముఖ్యంగా స్థానికులతో మమేకమవుతూ వారి సమస్యలు, అవసరాలను తెలుసుకునేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు.మరోవైపు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా ఆయనకు మద్దతుగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. గ్రామంలో సర్పంచి పదవికి పోటీ రసవత్తరంగా మారుతున్న నేపథ్యంలో దేవయ్య ప్రచార శైలి స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.నామినేషన్ ప్రక్రియ పూర్తయి అభ్యర్థుల తుది జాబితా వెలువడిన తర్వాత ఎన్నికల ప్రచారం మరింత ఊపందుకోనుంది. అప్పటివరకు ప్రజలతో మమేకమవుతూ సాగుతున్న దేవయ్య ఇంటింటి పర్యటనలు పెద్ద దోర్నాల ఎన్నికల సందడికి మరింత హుషారు తెస్తున్నాయి.

గిద్దలూరులో ఖాజీపై అవినీతి ఆరోపణలు

గిద్దలూరు టౌన్, నవంబర్ 16, ప్రభాతవార్త



గిద్దలూరులో ప్రభుత్వ ఖాజీ అవినీతికి పాల్పడుతున్నాడని,డబ్బులు డిమాండ్ చేస్తున్నా రంటూ తహశీల్దార్ ఫణీంద్రుడుకి ఇరువురు ఫిర్యాదు చేశారు. గిద్దలూరు మండలం దిగువమెట్టకు చెందిన షేక్ గౌసియా.. తన కుమారైకు వివాహం చేశారు. ఆ సమయంలో నిఖా పుస్తకాలకు రూ.6 వేలు, నిఖా చేసినందుకు రూ.9 వేలు ఖాజీ తీసుకున్నారని.. ఆ రోజే నిఖా పుస్తకాలు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వలేదని ఆరోపించారు. ఇప్పుడు నిఖా పుస్తకాలు అడిగితే డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు. అదే గ్రామానికి చెందిన షేక్ మహమ్మద్ షాదిఖ్ ...తల్లిదండ్రులు పరస్పర అంగీకారంతో విడిపోయారు. అయితే విడాకుల పత్రాలు ఇవ్వడానికి ప్రభుత్వ ఖాజీ ..డబ్బులు డిమాండ్ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఖాజీపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

శైవాలయాల్లో పోటెత్తిన భక్తులు





గిద్దలూరు టౌన్, నవంబర్ 16, ప్రభాతవార్త

పరమ శివునికి అత్యంత ప్రీతిపాత్రమైన కార్తీకమాసంలో శైవాలయాల్లో శివదర్శనార్థం భక్తులు పోటెత్తారు. కార్తీకమాసం మొదటి సోమవారం కావడం, కోటి సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి అభిషేకాది పూజలు చేపట్టారు. కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేశారు. గిద్దలూరు పట్టణంలోని చారిత్రక శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీకమాసం మొదటి సోమవారం, కోటి సోమవారాల విశిష్ట పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సోదరుడు తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిశోర్ రెడ్డి పాల్గొన్నారు. స్వామివారికి ప్రథమ పూజ నిర్వహించి, శివపార్వతులకు ప్రత్యేక అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చన సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు, వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి చిక్కుడు శ్రీనివాసులు, బీజేపీ నాయకులు పిడతల రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముండ్లపాడులో శివకేశవులు కొలువైన శ్రీ భవాని శంకరాలయం, పాపులవీడులోని శ్రీ భైరవేశ్వరాలయం, గిద్దలూరు రేడియోబావి కూడలిలోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మాలాధారులకు అన్నప్రసాద వితరణ



గిద్దలూరు టౌన్, నవంబర్ 16, ప్రభాతవార్త

గిద్దలూరు పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా అయ్యప్ప మాలాధార స్వాములకు రామిరెడ్డి పెద్ద నరసింహ రెడ్డి కుమారులు రామిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి,రామిరెడ్డి సురేష్‌రెడ్డి ..అన్నప్రసాద వితరణ చేపట్టారు. టీడీపీ నాయకులు రామిరెడ్డి సురేష్ రెడ్డి ..ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతర అయ్యప్ప స్వామి, శివమాల, ఆంజనేయ స్వామి మాలధార స్వాములకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. స్వయంగా స్వాములకు అన్నం వడ్డించి భక్తిశ్రద్ధలతో సేవలందించారు. గురుస్వాముల నుండి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్తీకమాస పవిత్ర సందర్భంగా భక్తులకు అన్నదానం చేయడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో గురుస్వామి పందిళ్ళపల్లె శ్రీనివాసులు, గురుస్వాములు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా కూటమి అభ్యర్థి నామినేషన్

- ర్యాలీగా నామినేషన్ కేంద్రానికి తరలివచ్చిన కూటమి నాయకులు, కార్యకర్తలు

సింగరాయకొండ, నవంబరు 16, ప్రభాతవార్త





గ్రామపంచాయతీ ఎన్నికల్లో సింగరాయకొండ సర్పంచి అభ్యర్థిగా కూటమి మద్దతుతో షేక్ సందాని భాష సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. రెండో రోజు నామినేషన్ల సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా పంచాయతీ కార్యాలయానికి చేరుకున్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, సీనియర్ నాయకుడు దామచర్ల పూర్ణచంద్రరావు హాజరయ్యారు.వారి సమక్షంలో సందాని భాష నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి సమర్పించారు. కూటమి బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు కోరారు.

మహీధర్‌రెడ్డికి అండగా ఉంటాం..

మూలగుంటపాడు పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న దొడ్డ మహీధర్‌రెడ్డికి రాజకీయ సమీకరణాల కారణంగా టికెట్ కేటాయించలేకపోయామని రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య తెలిపారు. సోమవారం మూలగుంటపాడు గ్రామపంచాయతీ పరిధిలోని దేవి సీ ఫుడ్స్ ఎదురుగా ఉన్న మహీధర్‌రెడ్డి కార్యాలయానికి వెళ్లి ఆయనతో మాట్లాడారు. భవిష్యత్తులో పూర్తిస్థాయిలో అండగా ఉంటానని, పార్టీలో మంచి భవిష్యత్తు ఉండేలా చూస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దొడ్డ కరుణాకర్‌రెడ్డి, ఎంపీపీ అభ్యర్థి చీమకుర్తి కృష్ణచైతన్య, జడ్పీటీసీ అభ్యర్థి కూనపురెడ్డి వెంకట హైమావతి తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు 221 నామినేషన్లు

- సర్పంచ్ స్థానాలకు 44.. వార్డులకు 177 దాఖలు

సింగరాయకొండ, నవంబరు 16, ప్రభాతవార్త


మండలంలోని 10 గ్రామ పంచాయతీలకు ఎన్నికల పోటీలో నిలిచేందుకు ఏర్పాటు చేసిన నాలుగు నామినేషన్ కేంద్రాల్లో రెండో రోజు సోమవారం 221 నామినేషన్లు దాఖలయ్యాయని ఏఆర్ఓ వెంకట్రావు తెలిపారు. వీటిలో సర్పంచ్ స్థానాలకు 44, వార్డు సభ్యుల స్థానాలకు 177 వచ్చినట్లు ఏఆర్వో తెలిపారు. మంగళవారంతో నామినేషన్ల స్వీకరణ గడువు ముగియనుందని పేర్కొన్నారు. చివరి రోజు ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు.

మూడు గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలకు బ్రేక్

- గజ్జలకొండ, తూర్పుపల్లి, పడమటిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రక్రియ నిలిపివేత

- ఎలాంటి ఎన్నికల నోటీసులు జారీ చేయవద్దని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

మార్కాపురం, నవంబర్ 16, ప్రభాతవార్త



మార్కాపురం మండల పరిధిలోని మూడు గ్రామ పంచాయతీల్లో పంచాయతీ ఎన్నికల ప్రక్రియకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. గజ్జలకొండ, తూర్పుపల్లి, పడమటిపల్లి గ్రామ పంచాయతీలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో 2026 రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల

ong-9_ong-9.qxd 11/16/2026 11:44 PM Page 1

గ్రంథాలయ ఉద్యమ ప్రముఖులకు ఘన నివాళులు

సంతనూతలపాడు, నవంబర్ 16, ప్రభాతవార్త



సంతనూతలపాడుశాఖా గ్రంథాలయంలో సోమవారం 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మూడవ రోజు న ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ పితామహుడు స్వర్గీయ డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ , గ్రంథాలయ ఉద్యమ ప్రముఖులు అయ్యంకి వెంకట రమణయ్య, పాతూరి నాగభూషణం, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రంథాలయాల స్థాపన, అభివృద్ధి, గ్రంథాలయ ఉద్యమ వ్యాప్తికి చేసిన విశేష కృషి గురించి పలువురు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంతనూతలపాడు ఆయుర్వేద వైద్యులు డాక్టర్ ఎం. కరుణాకరరావు విచ్చేసి గ్రంథాలయ పితామహులు చేసిన సేవలు వివరించారు. అదేవిధంగా వింగ్ కమాండర్ ఎస్.వి. ప్రసాద్ (ఐ.ఏ.ఎఫ్.) ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ పాఠశాల (బాలుర) విద్యార్థులకు"గ్రంథాలయం- విజ్ఞానానికి నిలయం" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఉపాధ్యాయురాలు జె.మోనికా పర్యవేక్షించారు. జూనియర్, సీనియర్ విభాగాలకు చెందిన మొత్తం 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించారు. ఈ గ్రంథాలయ వారోత్సవాల వేడుకలకు సంతనూతలపాడు గ్రంథ పాలకులు కె. సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

మండల స్థాయిలో నవోదయ మోడల్ ఎంట్రన్స్ పరీక్షలు

సంతనూతలపాడు, నవంబర్ 16, ప్రభాతవార్త



అడిషనల్ డైరెక్టర్స్, స్కూల్ ఎడ్యుకేషన్ సుబ్బారెడ్డి ఆదేశాను సారం సోమవారం మండల స్థాయిలో సంతనూతలపాడు పాడు మండల పరిషత్ మెయిన్ పాఠశాలలో నవోదయ మోడల్ ఎంట్రన్స్ పరీక్షలు జరిగినవి. మండలంలోని 10 పాఠశాలల నుండి వచ్చిన 24 మంది విద్యార్థులు ఈ ఎగ్జామ్స్‌లో పాల్గొన్నారు. వేములపాడు అరుంధతివాడ విద్యార్థిని 100 కు 81.25 మార్కులు సాధించి ప్రథమ స్థానంలోనిలిచారు. బొమ్మినేనివారిపాలెం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు శృతి, పేతురు ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలవగా, సంతనూతలపాడు వి .ఎస్. పాఠశాల విద్యార్థి సలీం నాల్గవ స్థానం, రుద్రవరం ప్రాథమిక పాఠశాల విద్యార్థి జయకుమార్ 5 వ స్థానం సాధించారు.. వీరికి ఈనెల 21 న ఒంగోలు నవోదయ విద్యాకేంద్రంలో జిల్లా స్థాయిలో మోడల్ ఎగ్జామ్ జరగనున్నది. మండల విద్యాశాఖాధికారులు డి.వెంకారెడ్డి, ఎన్‌వి.షణ్ముఖ కుమార్, హై స్కూల్ హెచ్‌ఎం. ఎం.ప్రమోద, సి ఆర్ పి లు. వెంటరత్నం, ధనమ్మల పర్యవేక్షణలో ఎగ్జామ్ నిర్వహించారు. విజేతలకు, పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

సంతనూతలపాడు నియోజకవర్గ స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు

సంతనూతలపాడు, నవంబర్ 16, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ రాజబాబు ఆదేశాల మేరకు ఎలక్టరల్ లీటరసీ క్లబ్ యాక్టివిటీస్ లో భాగంగా సోమవారం నాడు సంతనూతలపాడు హైస్కూల్లో సంతనూతలపాడు నియోజకవర్గ స్థాయిలో విద్యార్థులకు వ్యాస రచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. నియోజకవర్గంలోని సంతనూతలపాడు, మద్దిపాడు, నాగులుప్పలపాడు, చీమకుర్తి మండలాల నుండి మొత్తం 49 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. వ్యాస రచనలో నాగులుప్పలపాడు మండలం హెచ్. నిడమానూరుకు హై స్కూల్‌కు చెందిన పి.తిమోతి ప్రథమ స్థానంలో నిలిచారు. క్విజ్ నందు సంతనూతలపాడులోని ఏ.పి.రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థి డి.వి.విష్ణు తేజ రెడ్డి ప్రథమ స్థానంలో నిలిచారు.. విజేతలకు చీమకుర్తి తహసీల్దార్ ఆర్.బ్రహ్మయ్య బహుమతులు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, సంతనూతలపాడు తహసీల్దార్ యన్ సుభాని, చీమకుర్తి తాహ సిల్దార్ బ్రహ్మయ్య, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ పి. అరుణ, సంతనూతలపాడు మండల విద్యాశాఖాధికారులు డి.వెంకారెడ్డి, ఎన్ వి షణ్ముఖ కుమార్ ల, సిఆర్‌పి లు వెంకట రత్నం, ధనమ్మ, ఉపాధ్యాయులు. డి.వి.రామాచార్యులు, వెంకటరావు, తదితరులు ఈ పోటీలను పర్యవేక్షించారు.

ఏకగ్రీవ పంచాయతీలకు ప్రభుత్వ పారితోషికం

సంతనూతలపాడు, నవంబర్ 16, ప్రభాతవార్త

రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలకు జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం పారితోషికం అందజేయనున్నట్లు సంతనూతలపాడు ఎంపీడీవో డి.సురేష్ బాబు సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీలో పరిధిలో ప్రజలు దీనిని సద్వినియోగ పరుచుకోవాలని ఆయన కోరారు. గ్రామ పంచాయితీల ఎన్నికల తదుపరి ఈ నిధులను కేటాయించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి ఈ నిధులను ప్రత్యేకంగా మంజూరు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామపంచాయతీలో 2000 లోపు జనాభా వాటికి సంబంధించి 5 లక్షల రూపాయలు, 2001 నుండి 5000 లోపు జనాభా ఉన్నవారికి పది లక్షల రూపాయలను, 5001 నుండి 10000 లోపు జనాభా గల వారికి 15 లక్షల రూపాయలు, 10000 పైన జనాభా గల వారికి 20 లక్షల రూపాయలు, ప్రభుత్వం పారితోషికం ఇవ్వనున్నట్లు ఎంపీడీవో సురేష్ బాబు వెల్లడించారు. గ్రామాల అభివృద్ధికి ప్రజలు దీన్ని గుర్తించవలసిందిగా ఆయన కోరారు.

ఆంధ్రకేసరి క్యాంస్యవిగ్రహాన్ని ఏర్పాటుచేయాలి

- ఆంధ్రకేసరి సేవా పరివార్

ఒంగోలు, ప్రభాతవార్త



ఇటీవల వచ్చిన మురుసు తుఫాన్‌కు ప్రకాశం జిల్లా కలెక్టరేట్‌లోని మాజీ ముఖ్యమంత్రి, స్వాతంత్ర్యసమరయోధుడు ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు విగ్రహం కూలిపోయింది. అయితే ప్రదేశంలో ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు కాంస్యవిగ్రహాన్ని ఏర్పటుచేయాలని ఆంధ్రకేసరి సేవాపరివార్ సభ్యులు సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ధ్వంసమైన విగ్రహం స్థానంలో నిలువెత్తు నూతన కాంస్యవిగ్రహం సత్వరమే తయారుచేయించుటకు తగుచర్యలు తీసుకోవాలని, విగ్రహ తయారీని అనుభవం కలిగిన శిల్పికి అప్పగించాలని ఆంధ్రకేసరి రూపురేఖలు తేజస్సు, ధైర్యసాహసాలు ప్రతిబింబిస్తూ జీవకళ ఉట్టిపడేలా రూపొందించుటకు తగుచర్యలు తీసుకోలన్నారు. నూతన విగ్రహాన్ని ప్రకాశం భవనంలోని పూర్వస్థలంలో, నూతన ఫీఠముతో ఇటువంటి ప్రమాదాలకు అవకాశం లేని విధంగా పున:ప్రతిష్టించాలని వినతిపత్రంలోకోరారు. కార్యక్రమంలో ఆంధ్రకేసరి పరివార్ డాక్టర్ పొన్నలూరి శ్రీనివాసఫణి, బ్రాహ్మణ సాధికారిక కోఆర్డినేటర్ టివి శ్రీరామమూర్తి, 43 డివిజన్ కార్పొరేటర్ రాజేష్, 17వ డివిజన్ కార్పొరేటర్ ఉంగరాల మోహన్‌రావు, అడ్వకేట్ కాళిదాసు శివరాం, లిక్కరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ ఉద్యమకారులకు ఘన నివాళి

దర్శి, నవంబర్ 16, ప్రభాతవార్త



59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా దర్శిలోని శాఖా గ్రంథాలయంలో మూడో రోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రంథపాలకురాలు విజయకుమారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. తొలుత గ్రంథాలయం నందు గ్రంథాలయ ఉద్యమకారులు వైఎస్ఆర్ రంగ నాథన్, అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రిటైర్డ్ ఎంఈఓ రఘురామయ్య మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమకారుల గురించి కొన్ని వాక్యాలను చెప్పడం జరిగినది. వారు చేసిన ఉద్యమాల వల్లనే ఈరోజు గ్రంథాలయా వ్యవస్థ ఏర్పడిందని ప్రతి ఒక్కరూ గ్రంథాలయ ని ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాపురపు శ్రీనివాసరెడ్డి, సబ్ జైల్ వి. శ్రీనివాస్ రెడ్డి, రామాంజనేయులు, లక్ష్మీ, పాఠకులు పాల్గొన్నారు.

నామినేషన్ కేంద్రాలని విజిట్ చేసిన ఎస్ఐ కోటేశ్వరరావు

ముండ్లమూరు, నవంబర్ 16, ప్రభాతవార్త



ఈ నెల 29 వ తేదీ న రెండో విడత పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా ఈ నేల 18.19.20 వ తేదీలలో నామినేషన్ లు జరుగుతుండగా మండలంలోని 6 సెంటర్ల లో నామినేషన్ కేంద్రాలు ని ఏర్పాటు చేయగా. ముండ్లమూరు, శంకరాపురం, ఉల్లగల్లు, భీమవరం, నూజిల్లపల్లి, ఉమామహేశ్వరపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కేంద్రాలని సోమవారం విజిట్ చేసిన ముండ్ల మూరు ఎస్సై కోటేశ్వరరావు ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల దగ్గర వసతులు మరియు సిబ్బందికి ప్రభుత్వ అధికారులకు సూచనలు ఇవ్వటం జరిగింది. పంచాయతీ ఎన్నికలలో ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో నామినేషన్లు ఎన్నికలు జరుపుకోవాలని ఆయన సూచించారు. లేని పక్షంలో కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వెంకటేశ్వర్లు, రెవిన్యూ సిబ్బంది శేషగిరిరావు,మరియు ప్రభుత్వ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పప్పు దినుసులు, పంటల సాగు, ఎరువుల యాజమాన్యంపై రైతులకు శిక్షణా కార్యక్రమం

దొనకొండ, నవంబర్ 16, ప్రభాతవార్త



జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారి ఆధ్వర్యంలో రైతులకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా మండలంలోని గంగదేవిపల్లి రైతు సేవా కేంద్రంలో 30 మంది రైతులకు సోమవారం పప్పు దినుసులు, పంటల సాగు ప్రోత్సాహం మరియు మేలైన ఎరువుల యాజమాన్య పద్ధతులపై పూర్వాభ్యాస శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో జరిగే అన్ని కార్యక్రమాల గురించి రైతులకు తెలిపారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆత్మ ఒంగోలు ఎం.రత్న మంజుల జీవన ఎరువుల గురించి మాట్లాడారు. కృషి విజ్ఞాన కేంద్రం, దర్శి సైంటిస్టు వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ పప్పుదినుసు పంటలు మరియు పంట రకాలు, వాటి సాగు మరియు సస్యరక్షణ గురించి వివరించారు. ప్రస్తుత రసాయన వ్యవసాయంలో సాగు పెట్టుబడులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని, అధిక రసాయనాల వినియోగం వల్ల భూమి నిస్సారంగా మారి నేల ఆరోగ్యం దెబ్బతింటోందని తెలిపారు. ఈ పరిస్థితులను అధిగమించేందుకు ప్రతి రైతు అవసరం మేరకు మాత్రమే ఎరువులు, పురుగు మందులు వేయాలని సూచించారు. జిల్లావనరుల కేంద్రం వ్యవసాయా ధికారి ఎ శైలజా రాణి మాట్లాడుతూ గ్రామంలో సాగు చేసే ప్రతి రైతు ప్రధాన పంటతో పాటు అంతర పంటలను కూడా సాగు చేయాలని, తద్వారా అదనపు ఆదాయం పొందడంతో పాటు జీవ వైవిధ్యాన్ని పెంచవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటరావు, వివిఎ. గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ఆనంద ఆశ్రమంలో ఘనంగా జరిగిన కోటి సోమవారం పర్వదినం

దొనకొండ, నవంబర్16, ప్రభాతవార్త





శ్రీ ఆనంద ఆశ్రమంలో కోటి సోమవారం పర్వదినం పురస్కరించు కొని ఆశ్రమంలో కొలువై ఉన్న శ్రీ గోవిందమాంబ, సహిత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి శ్రీ కాశి విశాలాక్షి అన్నపూర్ణ, సహిత కాశి విశ్వేశ్వర స్వామికి తెల్లవారుజాము నాలుగు గంటల నుండి ఆశ్రమ అర్చకులు మణి బాబు శర్మచే మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు ప్రత్యేక అలంకరణలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఓం నమశ్శివాయ హర హర మహాదేవ శంభో శంకర నామస్మరణతో ఆశ్ర మం మార్మోగింది. సాయంత్రం ఏడు గంటల నుండి అయ్యప్ప స్వామి పడిపూజ భజన నిర్వహిస్తున్నట్టు స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలు జలసూత్రం బ్రహ్మయ్య స్వామి, గురుస్వాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పెన్నులు ప్యాడ్స్ పంపిణీ

చీమకుర్తి(ప్రభాతవార్త) నవంబర్ 16,



చీమకుర్తి గాంధీనగర్‌లోని మండల పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి పాణెం లక్ష్మీ కోటి పెన్నులు, పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చాట్ల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఇందులో దాత పానం లక్ష్మీకోటి, ముఖ్యఅతిథులు రిటైర్డ్ ప్రిన్సిపాల్ జి. రాధాకృష్ణ, దొంతు సోమయ్య, బండి రామకృష్ణ రావు, పుత్తూరి ఆంజనేయులు, కడవారామకృష్ణ, పుత్తూరి రామారావు మరియు ఉపాధ్యాయులు ఆర్. సుబ్బలక్ష్మీ, ఎం. నీలిమ, పి. నాగలక్ష్మీ, ఎస్ఎంసి చైర్మన్ ఎం స్వాతి పాల్గొన్నారు. పాఠశాల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి మేరుగ

సంతనూతలపాడు, నవంబర్ 16, ప్రభాతవార్త



తాడేపల్లిలో సోమవారం మాజీ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ వైసిపి కన్వీనర్ డాక్టర్ మేరుగా నాగార్జున మర్యాద పూర్వకంగా వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక సంస్థల ఎన్నికలు, కూటమి ప్రభుత్వం, నియంతదొరణి, తదితర వాటిపై మాజీమంత్రి నాగార్జున మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో సమీక్షించారు.

ఘనంగా వెంకటేశ్వర స్వామి నామాల ప్రతిష్ట

బల్లికురవ, నవంబర్ 16, ప్రభాతవార్త





ఓంనమో వెంకటేశాయ నామస్మ రణతో, సోమవారం మండలంలోని మల్లయ్యపాలెం గ్రామం పులకించి పోయింది. కోటప్పకొండ కు చెందిన వేద పండితులు దీక్షితులు బృందం ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి నామాల ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా కొనసాగింది. వైష్ణవ సాంప్రదాయంలో భక్తికి, శరణాగతికి, దైవ సంరక్షణకు అత్యంత పవిత్రమైన చిహ్నాలుగా వెంకటేశ్వర స్వామి నామాలను పూజిస్తుంటారు. వాసుదేవ ఉపనిషత్తుల ప్రకారం ఋగ్వేదం ,యజుర్వేదం, సామవేదాలకు, సత్వ, రజో, త మో గుణాలకు ప్రతీకలుగా ఈ నామాలు నిలుస్తాయని వేద పండితులు వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక నగరోత్సవం నిర్వహించిన అనంతరం నామాల ప్రతిష్టాపన కొనసాగింది. ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, అన్న సంతర్పణ కొనసాగింది.

ఘనంగా కోటి సోమవారం వేడుకలు

బల్లికురవ, నవంబర్ 16, ప్రభాతవార్త



పవిత్ర కార్తీక మాసంలో శ్రవణా నక్షత్రం కలిసి వచ్చిన శుభదినాన్ని కోటి సోమవారం గా పేర్కొంటారు. ఈ పర్వదిన వేడుకలు మండలంలో ఘనంగా కొనసాగాయి. పవిత్ర పుణ్యక్షేత్రం బ్రహ్మగుండం వద్ద పెంచేసియున్న నాగలింగేశ్వర స్వామి ఆల యంలోనూ, బల్లికురవ పార్వతీ మల్లేశ్వర స్వామి ఆలయంలోనూ, చెన్నుపల్లి పరుశువేదీశ్వర స్వామి ఆలయంలోనూ, ఈ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితులు సుధీర్ శర్మ, నాగ బ్రహ్మాచార్యులు, అయ్యప్ప శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక రుద్రా భిషేకాలు కొనసాగాయి. ఈ పర్వదినం రోజున చేసే శివ అభిషేకాలు, దీపారాధనలు, రుద్రాభిషేకల కారణంగా కోటి సోమవారాలు చేసిన పూజ ఫలం ఒక్కరోజు లభిస్తుందని శాస్త్రాలు తెలియజేస్తున్నాయి. ఈ పర్వదినం రోజున శివయ్యను భక్తిశ్రద్ధలతో అభిషేకిస్తే అశ్వమేధ యాగఫలం లభిస్తుందని శివపురాణం తెలియజేస్తుంది. కోటి సోమవారం పూజల కారణంగా సకల పాపాల నుండి విమోచన లభిస్తుందనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం.

నవోదయ టాలెంట్ టెస్ట్‌కు 67 మంది విద్యార్థులు హాజరు

- ఐదుగురు జిల్లాస్థాయికి ఎంపిక

బల్లికురవ, నవంబర్ 16, ప్రభాతవార్త



మండలంలోని సుజాతనగర్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం మండల స్థాయి నవోదయ టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. విద్యాశాఖ అధికారి కాకాని రమేష్ బాబు పర్యవేక్షణలో విద్యార్థులకు ఏ విధమైన అసౌకర్యాలకు తావు లేకుండా పోటీల నిర్వహణ కొనసాగింది. 16 పాఠశాల నుండి 67 మంది విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యారు. ఈ పోటీలలో విశేష ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులలో ఐదుగురిని 21న జిల్లాలో జరిగే మోడల్ టాలెంట్ టెస్ట్‌కు ఎంపిక చేశారు. పెదంబడిపూడినుంచి ఎం.రోహిత, వల్లాపల్లి నుంచి, ఎస్.కె. సోఫియా, కొప్పరపాడు నుంచి కృపా భాయ్, జడ్పీహెచ్ఎస్ వల్లాపల్లి నుంచి శాంతి ప్రియ, వెంకట గోపీలు గెల్లస్తాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరికి సంపతి శ్రీనివాసరావు చేతుల మీదు గా ఒక్కొక్కరికి రూ.516 ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు పార్థసారథి, పలువురు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తూర్పునాయుడుపాలెం సర్పంచ్ అభ్యర్థిగా దామచర్ల విజయలక్ష్మీ నామినేషన్

ఒంగోలు, నవంబర్ 16, ప్రభాతవార్త



తూర్పునాయుడుపాలెం గ్రామంలోని పంచా యతీ కార్యాలయం నందు సర్పంచ్ అభ్యర్థిగా కొండపి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావు సతీమణి దామచర్ల విజయలక్ష్మీ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ జోనల్ కోఆర్డినేటర్ దామచర్ల సత్య, తూర్పు నాయుడుపాలెం గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

శివాలయాలకు పోటెత్తిన భక్త సందోహం

వేటపాలెం, నవంబర్ 16, ప్రభాతవార్త



కార్తీక మాసంలోని కోటి సోమవారాన్ని పురస్కరించుకుని మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సోమవారం తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకుని పరమశివుడిని దర్శించుకున్నారు. శివనామస్మరణతో ఆలయ ప్రాంగణాలు మార్మోగాయి. కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకొని శివాలయాలు దీపాలం కరణ విద్యుత్ కాంతులతో చూపరులను ఆకర్షించాయి. కార్తీక సోమవారం కోటి సోమవారాలు కలసి వచ్చిన వేళ భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో స్వామి వారిని ఆరాధించారు. ఆలయ ప్రాంగణంలో కార్తీక పురాణ మును గావించి పలువురు భక్తులు కార్తీక సోమవారం ఉపవాస దీక్షలు చేపట్టి రోజంతా నియమ నిష్ఠలతో గడిపి సాయంత్రం వేళ కార్తీక పురాణమును గావించి ఆలయాల్లో దీపారాధనలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించి ఉపవాసాలను విరమిం చారు. కార్తీక మాసంలో శివారాధనకు విశేష ప్రాధాన్యత ఉండటంతో కుటుంబ సమేతంగా భక్తులు ఆలయాలకు తరలివచ్చారు. భక్తుల రాకతో శివాలయాల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తుల శివనామస్మరణలు, దీపాల వెలుగులతో ఆలయాలు భక్తి పారవశ్యంలో మునిగిపోయాయి.

విద్యార్థులకు ఆట వస్తువుల పంపిణీ

చీమకుర్తి, నవంబర్ 16, ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, యువ పారిశ్రామికవేత్త శిద్దా సుధీర్ కుమార్ సహకారంతో సైదాపురం మండలం కలిచేడు కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ మైకా కార్మిక సంక్షేమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆట పరికరాలను వాటర్ బాటిల్లను అందజేశారు. బాలల దినోత్సవ వేడుకలుఘనంగానిర్వహించారు. ఈ పాఠశాల పూర్వ విద్యార్థి, గోల్డెన్ గ్రానైట్ జనరల్ మేనేజర్ ఆదూరి గిరిబాబు మాట్లాడుతూ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పల్లెపాడు ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారు అభినందించి బహుమతులుఅందజేశారు.ప్రధానోపాధ్యాయుడు కె. హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి నెహ్రూ చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు కుటుంబం, వారి క్వారీ మేనేజర్ గిరిబాబు లు తమ పాఠశాలకు ఎన్నో రకాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు ఓబులరెడ్డి, వెంకట రమణయ్య, జయలలిత విద్యార్థులు కలిసి ప్రాంగణంలో ఉన్నసరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు వేశారు.

